


## జనసేన 'గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ'లో గడల..!?

ఖమ్మం-వరంగల్-నల్గొండపై పవన్ వ్యూహమా?
అధిష్టానం ఓకే అంటే ఎమ్మెల్సీ బరిలోకి డాక్టర్ గడల శ్రీనివాసరావు విద్యావంతుడు.. మాజీ ఉన్నతాధికారి.. సేవా కార్యక్రమాలతో పరిచయం
జనసేనకు కలిసొచ్చే సమీకరణాలపై చర్చ


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 23, ఆగస్టు 2026 16 పేజీలు


# సర్కారు కాలేజీల్లో అడ్మిషన్ల అలసత్వం..!




### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

2లో

- నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం
- ఇప్పటికే ప్రైవేట్‌లో సగం సిలబస్ పూర్తి
- ప్రభుత్వ కాలేజీల్లో ఇంకా ప్రవేశాల ప్రక్రియ
- ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రభుత్వ విద్యే ఆధారం
- ఏండ్ల తరబడి ఖమ్మంలో తిష్టి వేసిన ఓ అధికారి

ఖమ్మం ఆగస్టు 22, ప్రభాత వార్త: ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించాలనే నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల ఆశలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న అడ్మిషన్ల జాప్యం అవరోధంగా మారుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే మూడు నెలలు గడిచి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో తరగతులు ముమ్మరంగా కొనసాగుతూ సిలబస్ దాదాపు 50 శాతం వరకు పూర్తయిన పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో ముందుగానే ప్రవేశాలు పూర్తిచేసి తరగతులు ప్రారంభించడంతో పాటు పరీక్షల దిశగా విద్యార్థులను సిద్ధం చేస్తున్న యాజమాన్యాలు.. ప్రభుత్వ కళాశాలల్లో మాత్రం ప్రవేశాల ప్రక్రియ ఆలస్యంగా సాగడం వల్ల ప్రభుత్వ విద్యను ఆశ్రయించే విద్యార్థులు విలువైన విద్యా సమయాన్ని కోల్పోతున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలు, రైతు కుటుంబాలు, కార్మిక కుటుంబాలు, తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఈ పరిస్థితి తీవ్ర ఇబ్బందిగా మారుతోంది.

### ఒకే ప్రమాదం..
## రెండు కుటుంబాల్లో తీరని విషాదం

- ఉదయం బయలుదేరారు.. సాయంత్రానికి విగతజీవులయ్యారు
- కారు ఢీకొని 10 ఏళ్ల బాలిక, 18 ఏళ్ల యువకుడి మృతి
- ఘటనా స్థలంలోనే చిన్నారి ప్రాణాలు కోల్పోగా.. ఆసుపత్రిలో యువకుడు కన్నుమూత : రఘునాథపాలెంలో విషాద ఛాయలు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త : ఆ చిన్నారి ఇంకా జీవితాన్ని సరిగా చూడలేదు.. ఎన్నో కలలతో, ముద్దుముద్దు మాటలతో ఇంట్లో సందడి చేసే వయసు ఆమెది. మరోవైపు జీవితంలో అడుగులు వేస్తున్న యువకుడు.. ఇంటర్ చదువుతూ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న వయసు అతనిది. కానీ విధి వారిద్దరినీ ఒక్కసారిగా రోడ్డుప్రమాదం రూపంలో కబళించింది.



2లో




## దర్యాప్తులో తప్పిదాలకు నో ఛాన్స్..!

ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ... దర్యాప్తులో చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా చూడాలి... చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి: ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 22 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టానికి సంబంధించిన కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఈగల్ ఫోర్స్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నాడు కొత్తగూడెం ఐఎంఈ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. శిక్షణలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల గుర్తింపు, అరెస్టు, సీజ్ ప్రక్రియ, పంచనామా, సాక్ష్యాల సేకరణ, కేసు దర్యాప్తు, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో పాటించాల్సి న చట్టపరమైన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.

### పెంట కుప్పల మధ్య
## విద్యార్థుల చదువులు

- *తరగతి గదులలోకి వస్తున్న దుర్వాసన*
- *విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం విద్యార్థులపై*
- *కనికరం లేని అధికారులు,పాలకులు*

దమ్మపేట రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త : నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో వసతులు కరువయ్యాయి. పట్టించుకునే వారు లేకపోవడంతో దుర్గంధంలోనే చదువులు. వార్తసందర్శనలో వసతులు లేక విద్యార్థుల అవస్థలు బయటపడ్డాయి.



# సర్కారు కాలేజీల్లో అడ్మిషన్ల అలసత్వం

### విద్యా సంవత్సరం ప్రారంభమైనా.. అడ్మిషన్లలో జాప్యం

ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల భవిష్యత్ విద్యాభ్యాసానికి కీలకమైన దశ. పదో తరగతి తర్వాత తమకు నచ్చిన కోర్సులో చేరి ఉన్నత విద్యకు పునాది వేసుకోవాల్సిన సమయంలో ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ ఆలస్యమైతే దాని ప్రభావం విద్యార్థులపై నేరుగా పడుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తక్కువ ఫీజుతో విద్యను పొందే అవకాశం ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు వీటిపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే అడ్మిషన్ల కోసం ఎదురుచూస్తూ రోజులు గడుస్తుండగా, అదే సమయంలో ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాల్లో ముందుకు దూసుకుపోతున్నారు. ఒక విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరేందుకు ఆలస్యంగా అవకాశం పొందితే.. ఇప్పటికే ప్రైవేట్ కళాశాలలో సగం సిలబస్ పూర్తి చేసిన విద్యార్థులతో సమానంగా పరీక్షలకు సిద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విద్యా అంతరం చివరకు మార్కులపై, పోటీ పరీక్షలపై, ఉన్నత విద్యా అవకాశాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

### ప్రభుత్వ వ్యవస్థ నత్తనడక

ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థుల ప్రవేశాలపై ముందుగానే దృష్టి సారిస్తాయి. పదో తరగతి ఫలితాల అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తాయి. అడ్మిషన్లు ప్రారంభించి తరగతులను వేగంగా ప్రారంభిస్తాయి. విద్యార్థుల హాజరు, సిలబస్ పూర్తి, పరీక్షల ప్రణాళిక వంటి అంశాలపై నిరంతరం దృష్టి పెడతాయి. అయితే ప్రభుత్వ కళాశాలల్లో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించి పరిపాలనా విధానాలు, అధికారిక అనుమతులు, సీట్ల కేటాయింపు, సమాచార లోపం తదితర కారణాలతో ఆలస్యం జరుగుతున్నట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పేద విద్యార్థులపై ఆర్థిక భారం.. విలువైన సమయం వృథా

ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ప్రతి రోజు విలువైనదే. ఒక తరగతి రోజు కోల్పోవడం అంటే కేవలం ఒక రోజు విద్య కోల్పోవడం కాదు. ఆ రోజు బోధించిన పాఠ్యాంశాన్ని తిరిగి అందుకోవడానికి విద్యార్థి అదనపు సమయం వెచ్చించాల్సి ఉంటుంది. ఇప్పటికే సిలబస్ ముందుకు వెళ్లిపోయిన పరిస్థితిలో కొత్తగా చేరిన విద్యార్థులపై మానసిక ఒత్తిడి కూడా పెరిగే అవకాశం ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో చేరడం ప్రతి కుటుంబానికి సాధ్యపడదు. ఫీజులు, పుస్తకాలు, రవాణా, వసతి, ఇతర విద్యా ఖర్చులు కలిపి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుంది. అందుకే అనేక కుటుంబాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆశ్రయిస్తాయి. అయితే ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ ఆలస్యం అవుతుందనే భయంతో కొందరు తల్లిదండ్రులు అప్పులు చేసి అయినా ప్రైవేట్ కళాశాలలో పిల్లలను చేర్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ విద్యపై నమ్మకం దెబ్బతింటుంది. ప్రభుత్వ విద్యా సంస్థల ప్రధాన లక్ష్యం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడం. అందుకోసం ఏర్పాటు చేసిన కళాశాలల్లోనే సమయానికి విద్య అందకపోతే ఆ వ్యవస్థ ఉద్దేశమే ప్రశ్నార్థకమవుతుంది.

### అధికారుల పర్యవేక్షణపై విమర్శలు

### ఏండ్ల తరబడి ఖమ్మంలో తిష్ఠ వేసిన ఓ అధికారి

ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను గాడిదలు పెట్టాల్సిన బాధ్యకారి సంవత్సరాల తరబడి ఖమ్మంలోనే తిష్ఠ వేశారనే ఆరోపణలు వస్తున్నాయి. అనేకమంది అధికారులు బదిలీ అవుతున్న కూడా ఈ అధికారి మాత్రం బదిలీ కాకుండా పైరవీలు సాగిస్తూ ప్రైవేట్ యాజమాన్యాల చేతిలో కాసుల అధికారిగా పనిచేస్తున్నారు అనే ఆరోపణలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కలెక్టర్లు బదిలీ అయినా కూడా ఈ అధికారి మాత్రం బదిలీ కాకుండా ఖమ్మంలోనే దాదాపు 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఉండటం పలు అనుమానాలకు తావిస్తున్నాయి.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ ఏ దశలో ఉంది? ఎందుకు ఆలస్యం జరుగుతోంది? విద్యార్థులకు పూర్తి స్థాయిలో తరగతులు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయి? ఇప్పటికే ఆలస్యమైన విద్యా సమయాన్ని ఎలా భర్తీ చేస్తారు? వంటి ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో సిలబస్ సగం పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగడం సాధారణ పరిపాలనా ఆలస్యంగా తీసుకోవాల్సిన విషయం కాదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఆలస్యమైన అడ్మిషన్లకు ప్రత్యేక విద్యా ప్రణాళిక అవసరం ప్రభుత్వ కళాశాలల్లో ఆలస్యంగా చేరే విద్యార్థులకు ప్రత్యేకంగా బ్రిడ్జ్ కోర్సులు, అదనపు తరగతులు, రివిజన్ క్లాసులు నిర్వహించాలి. ఇప్పటికే బోధించిన పాఠ్యాంశాలను వేగంగా పూర్తి చేసేందుకు అధ్యాపకులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. అలాగే విద్యార్థులపై అదనపు ఒత్తిడి పడకుండా వారానికి ఒకసారి వారి విద్యా పురోగతిని సమీక్షించాలి. అవసరమైతే అదనపు బోధనా గంటలను ఏర్పాటు చేసి ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులతో సమాన స్థాయికి తీసుకురావాలి. ప్రభుత్వ విద్యపై నమ్మకం నిలబెట్టాలి ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే అడ్మిషన్ల నుంచి పరీక్షల వరకు ప్రతి ప్రక్రియలో సమయపాలన ఉండాలి. ముఖ్యంగా పేద విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలు చివరి ఆశ్రయం కాకుండా, నాణ్యమైన విద్యకు తొలి ఎంపికగా మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కళాశాలలు సిలబస్‌లో ముందుకు వెళ్తుంటే ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లే పూర్తికాకపోవడం విద్యా వ్యవస్థలో ఉన్న సమన్వయ లోపాలను బయటపెడుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాన్ని కేవలం పరిపాలనా ప్రక్రియగా చూడకుండా అత్యవసర అంశంగా పరిగణించాల్సిన అవసరం ఉంది.

### ఇప్పటికైనా మేల్కొనాలి

ప్రభుత్వ ఇంటర్మీడియట్, గురుకుల కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేసి మిగిలిన విద్యార్థులకు వెంటనే ప్రవేశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే విద్యా సమయాన్ని కోల్పోయిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. జిల్లా స్థాయిలో అధికారులు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించాలి. నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువుల కలలకు ప్రభుత్వ విద్యాసంస్థలు బలమైన పునాది కావాలి. కానీ అడ్మిషన్లలోనే ఆలస్యం జరిగితే ఆ పునాది బలహీనపడుతుంది. ప్రైవేట్ కళాశాలల్లో సగం సిలబస్ పూర్తవుతున్న సమయంలో ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు కొనసాగుతున్న పరిస్థితి ఇకనైనా మారాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం అధికారులు, ప్రభుత్వం సమయపాలనతో స్పందించాలి. జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాల ప్రగతి మిగతా జిల్లాల కంటే గణనీయంగా పడిపోయింది. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం తో విద్యార్థుల భవిష్యత్తు క్రమక్రమంగా సన్నగిల్లుతుంది. ప్రభుత్వ విధానాలను పర్యవేక్షించి తగిన సమయంలో అధ్యాపకులను అప్రమత్తం చేయాల్సిన అధికారులు కనీసం ఆఫీసు నుంచి బయటికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పలు ఆరోపణలకు తావిస్తున్నాయి. ప్రైవేట్ కళాశాలకు ఉపయోగపడే విధంగా అధికారుల తీరు నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాల పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికైనా మేల్కొని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# దర్యాప్తులో తప్పిదాలకు నో ఛాన్స్..!

### ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ...

### దర్యాప్తులో చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా చూడాలి...

### చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, ఆగష్టు 22 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టానికి సంబంధించిన కేసుల దర్యాప్తుపై పోలీసు అధికారు లకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఈగల్ ఫోర్స్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నాడు కొత్తగూడెం ఐఎంఎ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. శిక్షణలో ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుల గుర్తింపు, అరెస్టు, సీజ్ ప్రక్రియ, పంచనామా, సాక్ష్యాల సేకరణ, కేసు దర్యాప్తు, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో పాటించాల్సిన చట్టపరమైన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్లు, వాటి అమలు విధానం, కోర్టు విచారణ సమయంలో ఎదురయ్యే అంశాలు, దర్యాప్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాక్ష్యాధారాల పరిరక్షణ తదితర అంశాలను వివరించారు. దర్యాప్తులో చిన్నపాటి లోపాలు కూడా కోర్టు విచారణ సమయంలో న్యాయపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రతి దశలోనూ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయా లని, ఎన్‌డీపీఎస్ కేసుల్లో దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో కేసులను దర్యాప్తు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్.హెచ్. రాజేశ్వరరావు సూచించా రు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... దర్యాప్తులో చోటుచేసుకునే లోపాలను గుర్తించి వాటిని సవరించుకోవడంతో పాటు, కేసుల పురోగతిపై పోలీసు అధికారులు శిక్షణలో తెలియజేసిన సూచనలు పాటించాలని సూచిం చారు. ప్రతి కేసులోనూ దర్యాప్తు అధికారులు చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, పక్కా ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులు నిర్వహించి పోలీసు అధికారులకు, సిబ్బందికి చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎల్.హెచ్. రాజేశ్వరరావు, ఫణి కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించి సన్మానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఒకే ప్రమాదం.. రెండు కుటుంబాల్లో తీరని విషాదం

### ఉదయం బయలుదేరారు.. సాయంత్రానికి విగతజీవులయ్యారు

### కారు ఢీకొని 10 ఏళ్ల బాలిక, 18 ఏళ్ల యువకుడి మృతి

### ఘటనా స్థలంలోనే చిన్నారి ప్రాణాలు కోల్పోగా.. ఆసుపత్రిలో యువకుడు కన్నుమూత

### రఘునాథపాలెంలో విషాద ఛాయలు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త :** ఆ చిన్నారి ఇంకా జీవితాన్ని సరిగా చూడలేదు.. ఎన్నో కలలతో, ముద్దుముద్దు మాటలతో ఇంట్లో సందడి చేసే వయసు ఆమెది. మరోవైపు జీవితంలో అడుగులు వేస్తున్న యువకుడు.. ఇంటర్ చదువుతూ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న వయసు అతనిది. కానీ విధి వారిద్దరినీ ఒక్కసారిగా రోడ్డుప్రమాదం రూపంలో కబళించింది. ఉదయం బయలుదేరిన వారు తిరిగి ఇంటికి చేరకుండానే విగతజీవులుగా మారడం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను కలచివేసింది. జింకలతండా వైపు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఇల్లెందు నుంచి ఖమ్మం వైపు వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బైక్‌పై ప్రయాణిస్తున్న గార్లపాటి రిషిక (10) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.

### కళ్ల ముందే చెదిరిన చిన్నారి కలలు..

పదేళ్ల రిషిక మృతితో ఆమె కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఉదయం ఇంటి నుంచి వెళ్లిన చిన్నారి తిరిగి వస్తుందని ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు ఆమె మరణవార్త పిడుగుపాటులా మారింది. అప్పటి వరకు ఇంట్లో సందడి చేసిన చిన్నారి ఇక లేదన్న విషయాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనా స్థలంలో చిన్నారి మృతదేహాన్ని చూసిన స్థానికులు సైతం తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బాల్యం ఆనందంగా గడపాల్సిన వయసులోనే రిషిక ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది.

### ఆసుపత్రికి తరలించినా..

బైక్ నడుపుతున్న కృష్ణ (18) కూడా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో అతడి ప్రాణాలను కాపాడలేకపోయినట్లు వైద్యులు తెలిపారు.ఇంటర్మీడియట్ చదువుతున్న కృష్ణ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడని స్థానికులు చెబుతున్నారు. చదువు పూర్తి చేసుకుని జీవితంలో స్థిరపడాలని కలలు కన్న వయసులోనే రోడ్డు ప్రమాదం అతడి జీవితానికి అర్ధాంతరంగా ముగింపు పలికింది. ఒకే ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఆయా కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

### ఒకే ఘటన.. రెండు ఇళ్లలో కన్నీరు

చిన్నారి రిషిక మృతితో ఒక కుటుంబం.. యువకుడు కృష్ణ మృతితో మరో కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించింది. ఒకే రోడ్డు ప్రమాదం రెండు ఇళ్లలో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యుల రోదనలు స్థానికుల హృదయాలను కలచివేశాయి.ప్రమాద విషయం తెలియగానే బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. క్షణాల్లో జరిగిన ఈ ఘోరం రెండు నిండు ప్రాణాలను బలితీసుకోవడంపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### డ్రైవర్ అదుపులో.. కేసు నమోదు

ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఘటనపై రఘునాథపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తు న్నారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఒక్క ప్రమాదం.. రెండు ప్రాణాలు.. రెండు కుటుంబాల్లో జీవితాంతం మిగిలిపోయే విషాదం..! రిషిక, కృష్ణ మరణాలతో వారి కుటుంబాల్లో ఏర్పడిన లోటు ఎప్పటికీ పూడనిది అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వ మొండివైఖరి నశించాలి

**జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్**

దుమ్ముగూడెం ప్రభాతవార్త ఆగస్టు (22)

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా చేసిన జీవో నెంబర్ 97 ని తక్షణమే రద్దుచేయాలని బి ఆర్ ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు కో కన్వీనర్ ఎండి జానీపాషా లు డిమాండ్ చేశారు శనివారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు విద్యార్ధులతో సమావేశం ఏర్పాటు చేసి 97 జీవో వల్ల విద్యార్ధులకు



జరుగుతున్న అనర్థాలను వివరించారు పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో ను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులకు మెరుగైన విద్య సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను అంతటితో పరిమితి చేస్తూ ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందని 97 జీవోను రద్దు చేయకుంటే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అనుబంధ యువజన సంఘం కన్వీనర్ లంక శివ కో కన్వీనర్ వాగే కృష్ణ సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాస్ కాలువ పూర్ణయ్య విద్యార్ధి విభాగం నాయకులు సమీర్ తేజ కణితి గౌరిశంకర్ పాయం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఉపసర్పంచ్ గుండె వెంకన్న

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఉపసర్పంచ్ గుండె వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించడంతో పాటు రోగులతో మాట్లాడి ఆహారం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులకు అందించే భోజనంలో నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్య సేవలతో పాటు పౌష్టికాహారం అందించడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గుర్రం ప్రసాద్ మాట్లాడుతూ.. రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలతో పాటు పౌష్టికాహారం అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల హరీష్, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిగుండంలో వైద్య శిబిరం

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

దుమ్ముగూడెం ప్రభాతవార్త (ఆగస్టు 22)

దుమ్ముగూడెం పిహెచ్సి పరిధిలోని లచ్చిగూడెం సబ్ సెంటర్ లోనున్న చత్తీస్గడ్ సరిహద్దు వలస గొత్తి కోయ గ్రామమైన సిరిగుండంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు అలాగే గ్రామంలో జరుగుతున్న వాక్సినేషన్ ని సందర్శించారు గ్రామ ప్రజల కి వ్యాది నిరోధక టీకాలు ఆవశ్యకత గురించి అక్కడ ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా గ్రామంలో నున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు సీజనల్ వ్యాధులు గురించి అవగాన కల్పిస్తూ వర్షాకాలం లో వచ్చే మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వ్యాధులు దోమల ద్వారా వస్తాయని వాడుకునే నీటి కుండీలను రెండు మూడు రోజులకి ఒకసారి శుభ్రం చేసుకోవాలని ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని దోమలు కుట్టకుండా పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు ఈ సీజన్ లో నీరు వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని అవగాహన కల్పించారు దోమ తెరలు వాడాలని ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమము గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ వైద్య శిబిరంలో వైద్యసిబ్బంది ధర్మా నర్సింహారావు రామలక్ష్మి మ సుప్రియ ఆశాలు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త ఆగస్టు ( 22)



దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి గ్రామానికి చెందిన కుర్సం వెంకటరమణ (37) అనే యువకుడు శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు మృతుడు వెంకటరమణ ములకపాడు గ్రామంలో గల రామసాయి ఎరువులు దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు ఈ క్రమంలో శుక్రవారం రోజూలాగానే ఎరువుల దుకాణంలో పనిచేయడానికి తన మోటార్ సైకిల్ పై వెళ్లాడు తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాత్రి సుమారు 11 గంటల సమయంలో బుర్ర వేముల గ్రామ శివారులలో తను నడుపుతున్న మోటార్ సైకిల్ ను అదుపు చేయలేక జారి కిందకు పడిపోయాడు దీంతో అతని తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు జరిగిన రోడ్డు ప్రమాదంపై దుమ్ముగూడెం ఎస్ఐ శ్యాంప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలో సందర్శించిన ఎమ్మెల్యే**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుర్సం వెంకటరమణ మృతదేహాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిలో సందర్శించారు ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని మృతుని కుటుంబాన్ని ఓదార్చారు బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు

## ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్‌కు ఘన సన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్‌ను కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మోహన్ ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ఉపసర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్‌ల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూపా రెడ్డి హత్యపై ఎస్ఎఫ్ఐ నిరసన

**ప్రైవేట్ టీచర్లకు భద్రత కల్పించాలి: రవీందర్**

భద్రాచలం, ప్రభాతవార్త:




నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ తెలిపారు. హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రభుత్వం భద్రత కల్పించాలని కోరారు. టీచర్లపై బెదిరింపులు, దాడులు, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థ, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, కోపం, ప్రవర్తనలో మార్పులను గుర్తించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సైకాలజీ కౌన్సెలర్లను నియమించి విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, నైతిక విలువలపై అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యాల మధ్య సమస్యలను హింసకు తావులేకుండా కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించే వ్యవస్థ ఉండాలన్నారు. రూపా రెడ్డి కుటుంబానికి ఎస్ఎఫ్ఐ ప్రగాఢ సానుభూతి, సంఘీభావం ప్రకటిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రవీందర్ డిమాండ్ చేశారు

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమన్వయ సమావేశం

కొత్తగూడెం లీగల్, ఆగష్టు 22 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత అధ్యక్షతన సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులతో ఈరోజు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సిల్స్, చిట్‌ఫండ్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించి జిల్లాను అత్యున్నత స్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, పెండింగ్ కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా అన్ని శాఖల అధికారులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, మేజిస్ట్రేట్లు బి. రవికుమార్, వి. వినయ్ కుమార్, పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, చిట్‌ఫండ్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఖిల్లా రోప్ వే పనులను వేగవంతం గా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.**

ప్రభాతవార్త కలెక్టరేట్ ఆగస్టు 22.

ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను వేగవంతం చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఖిల్లా రోప్ వే నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, జరుగుతున్న నిర్మాణ ప్రక్రియ, పనుల పురోగతి తదితర వివరాలను సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖిల్లా పైకి వెళ్లి నిర్మాణ ప్రాంతాన్ని





పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ రోప్ వే నిర్మాణ పనులు ఆశించిన వేగంతో జరగడం లేదని, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ముందస్తుగానే పక్కా ప్రణాళిక బద్ధంగా సమకూర్చుకోవాలని మెటీరియల్ కొరత కారణంగా పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షి స్తూ పనులు సాగాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతి దశ పనులను పూర్తిచేసేలా పక్కా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖిల్లా ప్రాంతంలో షీట్ రాక్ ఉన్నందున జియాలజిస్టులతో సమన్వయం చేసుకొని భౌగోళిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణానికి సంబంధించిన అవసరమైన అన్ని సాంకేతిక పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. రోప్ వే నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా, సురక్షి తంగా ఉండేలా అన్ని సాంకేతిక ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యత భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ప్రతి నిర్మాణ దశలో నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. వేగవంతంగా నాణ్యతలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఖిల్లా పై పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేయాలి..ఖమ్మం ఖిల్లా కు మరింత మంది పర్యాటకులు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక ఆకర్షణ కార్యక్రమాలు, సౌకర్యాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖిల్లా పై స్టార్ గేమింగ్ కోసం ఏర్పాటు చేసే అవకాశాలు పరిశీలించాలని, దినివల్ల సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కల్పించడంతో పాటు, పర్యాటక ఆకర్షణ మరింత పెరుగుతుందని అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖిల్లా పై ఒక క్యాంటీన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా పర్యాటకులకు అవసరమైన ఆహార, తాగునీటి సౌకర్యాలు అందడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుందని అన్నారు. పర్యాటకుల వాహనాల పార్కింగ్ కి అనువైన స్థలాన్ని తాసిల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఖిల్లా కు వచ్చే పర్యాటకులకు సౌకర్యవంతమైనవిగా ఉండేలా పార్కింగ్ ప్రాంతాన్ని ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ తాసిల్దార్ జై చంద్ర, సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## ప్రెస్ క్లబ్ లో షోయబుల్లా ఖాన్ వర్ధంతి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త;

కొత్తగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు, అమరుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో షోయబుల్లా ఖాన్ చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో షోయబుల్లా ఖాన్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పాత్రికేయ రంగంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత నేటి జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సాక్షి స్టాఫర్ గోవింద్, ఐ న్యూస్ ఇన్ పుట్ ఎడిటర్ నవీన్, వెలుగు స్టాఫర్ రాజేందర్, మన తెలంగాణ స్టాఫర్ సత్య ప్రకాష్, విజన్ ఆంధ్ర స్టాఫర్ ఉమాకాంత్, పుదయం స్టాఫర్ జీవన్, సీనియర్ పాత్రికేయులు లోగాని శ్రీనివాస్,మోటమర్రి రామకృష్ణ, జునుమాల రమేష్, రేష్మంత్ పండుగ, రిపోర్టర్లు ఏర్పుల సుధాకర్, కొండా జంపన్న, కవటం శ్రీనివాస్, కోల కుమార్, బిగ్ టీవీ నాగేశ్వరావు, సీవీఆర్ రమేష్, అఫ్జల్ పఠాన్ పాల్గొని షోయబుల్లా ఖాన్ సేవలను స్మరించుకున్నారు.



# పంటల వైవిధ్యంతో పాటు నీటి సంరక్షణ చర్యలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆత్మ బి ఎఫ్ ఎ సి చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు**

ప్రభాతవార్త వ్యవసాయ విభాగం ఆగస్టు 22.

అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీస్ (ఆత్మ) బి ఎఫ్ ఏ సి ఖమ్మం డివిజన్ సర్వసభ్య సమావేశం శనివారం ఆత్మ బి ఎఫ్ ఏ సి చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు అధ్యక్షతన, మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు (రే)ఖమ్మం కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే విధంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు, పంటల వైవిధ్యాన్ని పాటించాలని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం తీరును దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా ఆరు తడి పంటలు పెసర, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయల సాగుకు రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రఘునాథపాలెం మండలానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులకు నీరు అందుతున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో బుగ్గ వాగు ద్వారా కూడా మరింత నీటి వసతి కల్పించే చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అందుబాటులో ఉన్న నీటి కుంటలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దనసరి పుల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులలో తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, మాత్రమే రైతుల అధికంగా సాగు చేయాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా పంట లలో నీటి కుంటలు నిర్మించుకొని వర్షపు నీటిని సంరక్షి ంచుకోవాలని, తద్వారా భూగర్భ జలాలు పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. కూరగాయల సాగు కూడా




విస్తృతంగా చేపట్టి అదనపు ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. ఆత్మా పి.డి సరిత మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులు యాంత్రికరణ, పంటల వైవిధ్యీకరణను అవలంబించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని, తద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఖమ్మం డివిజన్ వ్యవసాయ అధికారి కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు రైతులకు అందుబాటులో ఉన్న కార్యక్రమాలను ఆత్మ కమిటీ సభ్యులకు వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా రైతు శిక్షణ కార్యక్రమాలు, మరియు ప్రదర్శన క్షేత్రాలు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎఫ్ టి సి వ్యవసాయ అధికారి భాస్కరరావు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా వాతావరణ మార్పుల ప్రభావం కారణంగా రాబోయే కాలంలో నీటి వనరులు మరింత తగ్గిపోయే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని తెలిపారు. వర్షపు నీటిని వృధా కాకుండా పొలాల్లోనే నిల్వ చేసుకునే విధంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రఘునాథ పాలెం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్. గంగాధర్ మాట్లాడుతూ రైతులు పశువులకు సకాలంలో అవసరమైన టీకాలు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు, కృత్రిమ గర్భాధారణ ద్వారా మేలు జాతి పశువుల అభివృద్ధి, పెంపకాన్ని చేపట్టి పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయం పొందాలని తెలియజేశారు. పశువులకు సమతుల్యమైన దాన, సాధ్యమైన వైద్య సేవలు అందిస్తూ పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వాతావరణ నీటి లభ్యత పరిస్థితులకు అనుకూలంగా పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటలు, వైవిధ్దీకరణ, నీటి సంరక్షణ, పంటలలో కుంటల నిర్మాణం, తక్కువ నీటితో సాగు చేయగల పంటల ప్రోత్సాహం అంటే చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా వ్యవసాయం, ఉద్యానవనం, పశుపోషణ రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం అర్బన్, కామేపల్లి, రఘునాథ పాలెం మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక వ్యవసాయ అధికారులు, ఎస్. వి. కె.నారాయణరావు, సురేష్, రఘునాథ పాలెం వెటర్నరీ అధికారి డాక్టర్ గంగాధర్, వివిధ శాఖల అధికారులు, ఆత్మ బి ఎఫ్ ఏ సి డైరెక్టర్లు దమ్మాలపాటి సత్యనారాయణ, తూములూరి లక్ష్మీ నరసింహారావు, కొండపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా పంటల వైవిధ్దీకరణ, నీటి సంరక్షణ, పంట లో కుంటల నిర్మాణం, వర్షా బావ పరిస్థితులకు అనుగుణమైన పంటల సాగు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పశుసంపద అభివృద్ధి కొన్ని అంశాలపై చర్చించి రైతులకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.




# జీవో నంబర్ 97 రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం**

**బిఆర్ఎస్ పార్టీ నిరసనలతో భారీగా నిలిచిపోయిన వాహనాలు**

చంద్రుగొండ్ర పభాతవార్త



పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలిగించేలా ఉన్న జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి, యువజన, సంఘాల ఆధ్వర్యంలో చంద్రుగొండ, ప్రధాన సెంటర్, విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జీవో నంబర్ 97ను రద్దు చేసి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం తో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నేతలు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 97 రాష్ట్రంలోని పాలిటెక్నిక్, డిప్లమా, విద్య వ్యవస్థను, అలాగే కళాశాలలను యాంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రతిపాదించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. వారి పోరాటనికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమం నిర్వహించమని అన్నారు. స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన శక్తి స్కీమ్ తొలిగించాలని జీవో నెంబర్ 97ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వనికి తగిన బుద్ధి చెపు తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్ రావు, భూపతి రమేష్, మాజీ సర్పంచులు పూసం వెంకటేశ్వర్లు, పాండ్ల అంజనరావు, సత్తి నాగేశ్వరరావు, కేలోత్ శ్రీనివాస్ నాయక్, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, నరుకుళ్ళ అప్పాజీ, భూపతి శ్రీనివాస్, మంద అనిల్, అబ్బాస్ జిల్లా యువజన నాయకులు బడికల శ్రావణ్ కుమార్, మండల యువజన నాయకులు పోశం హనుమంతరావు, సయ్యద్ బాద్షా, ఉప్పతల గణేష్, జరుపుల రాంబాబు, బోడ భద్రు, మహ్మద్ చోటు, సయ్యద్ యాకూబ్, గద్దల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

చుంచుపల్లి, ఆగష్టు 22 ప్రభాతవార్త:



జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పిలుపు మేరకు కొత్తగూడెం కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాలుగొని మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపినారు. పలువురు వక్తలు మాట్లాడుతూ... ఎలాంటి అండ లేకుండా సినిమా పరిశ్రమలో కష్టపడి మెగాస్టార్ గా ఎదిగిన చిరంజీవి అందరికీ ఆదర్శప్రాయుడు అని కొనియాడినారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసి లక్షల మందికి ప్రాణం పోచి, వారి ఆధర, అభిమానాలు పొంది గొప్ప మానవత మూర్తి అయ్యినారని తెలిపినారు. చిరంజీవి ఆయు, ఆరోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపినారు. చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీ వీరమణులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలి

**జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలి**

**బిఆర్ఎస్.వి మాజీ మండల అధ్యక్షుడు ఉప్పతల గణేష్**

చంద్రుగొండ,ప్రభాతవార్త



పాలిటెక్నికల్ కళాశాలలను ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 97 వెంటనే రద్దు చేయాలని చంద్రుగొండ మండల టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఉప్పతల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర బిఆర్ఎస్.వి పిలుపులో భాగంగా పాలిటెక్నికల్ విద్యార్థులకు అండగా విద్యార్థి విభాగం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల భవిష్యత్తును ప్రభావితం చేసే జీవో నెం. 97ను రద్దు చేయాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ ఇండియా లిమిటెడ్ పరిధిలోకి విలీనం చేసే నిర్ణయం తీసుకోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు, అధ్యాపకుల ఉద్యోగ భద్రత, ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని. కానీ ఇప్పుడు తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాల వల్ల విద్యార్థులు, అధ్యాపకులు, అలాగే తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, నైపుణ్యాభివృద్ధికి కూడా వ్యతిరేకం కాదని, కానీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల స్వతంత్రతను, విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలకు మాత్రం మేము పూర్తి వ్యతిరేకం అన్నారు. అందుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై పునరాలోచించాలి. విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, సాంకేతిక విద్యా నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి భారీ ఉద్యమాలు చేపడతామని అవసరమైతే జిల్లా కలెక్టరేట్, ప్రజాభవనను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు బడిగల శ్రావణ్ కుమార్, ఉద్యమ నాయకులు జంపుల రాంబాబు, మాజీ మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతరావు, జిల్లా మైనార్టీ సంఘం నాయకులు సయ్యద్ బాద్షా, జవ్వాజి గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ భజన మందిరంలో ఘనంగా ఉపాలయాల ప్రతిష్ఠా కార్యక్రమాలు

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 22 ప్రభాతవార్త :

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరం ప్రాంగణంలో శ్రీ రామలింగేశ్వర స్వామివారు, శ్రీ పార్వతీదేవి అమ్మవార్ల ఉపాలయాల ప్రతిష్ఠా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం మూడో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళవాయిద్యాలతో సుప్రభాతం, 8.30 గంటలకు ప్రాతఃకాల అర్చనలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు స్వామివార్ల మూర్తుల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ ఈఓ కె. సులోచన, అర్చకులు, సిబ్బంది, ఆలయ నిర్మాణ దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారికి ఘనంగా చీర,సారె సమర్పణ

పాల్వంచ,ఆగస్టు 22,ప్రభాత వార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని కొత్తగూడెనికి చెందిన శ్రీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా చీర,సారె సమర్పించారు. అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచుగా భావించిన సమితి సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలోని శ్రావణ శుక్రవారం వేడుకలు విజయవంతంగా కొనసాగాలని, అమ్మవారి కటాక్షంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, భోగభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ సేవా సమితి సభ్యులు, భక్తులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ

ములకలపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త :



మండల పరిధిలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఈ బ్యాగులను అందజేశారు. గతంలో పాఠశాల నిర్వహణ, అభివృద్ధిని పరిశీలించిన కొల్లి ఫౌండేషన్, విద్యార్థులకు అవసరమైన సహాయం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఈ కార్యక్రమం చేపట్టింది. ఈవిద్యాసంవత్సరంలో విద్యార్థుల అవసరాలను హెచ్ఎం బి. శంకర్, ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్ ద్వారా ఫౌండర్ కొల్లి కల్పనా చౌదరి దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి బ్యాగులను సమకూర్చారు. ఈ సందర్భంగా హెచ్ఎం శంకర్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి కొల్లి ఫౌండేషన్ చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్, గ్రామ కమిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ సాయిబాబా, నాయకులు నాగరాజు, గోపి, ఆదిత్య, ఆకాష్, పురుషోత్తం, ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు పుప్పాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల వేటపై అటవీ శాఖ చర్యలు.

**నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్.**

పాల్వంచ,ఆగస్టు 22, ప్రభాత వార్త :



వైల్డ్‌లైఫ్ కంట్రోల్ బ్యూరో, చెన్నై నుంచి అందిన సమాచారం మేరకు ఉడుములను అక్రమంగా వేటాడి చంపి,ఆ ఘటనకు సంబంధించిన వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసిన వ్యక్తిపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. అధికారుల వివరాల ప్రకారం,ఈ నెల 14న ఊర కుక్కలను ఉపయోగించి ఉడుములను వేటాడి చంపి,ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసిన యాస.చంటి,ఉల్వనూర్ గ్రామం, నరసింహసాగర్ బీట్, రేగులగూడెం సెక్షన్,యనంబైల్ రేంజ్ నివాసిగా గుర్తించారు.అతనిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడిని శుక్రవారం (ఆగస్టు 22) కొత్తగూడెం గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా,న్యాయమూర్తి 14 రోజుల పాటు బీసీఎం స్పెషల్ జైలుకు రిమాండ్ విధించారు.ఈ కేసును యనంబైల్ రేంజ్‌కు చెందిన ఎఫ్ఆర్వో జి.కవిత మాధురి సమగ్రంగా దర్యాప్తు చేశారు. ఎస్.కృష్ణయ్య (ఎఫ్ఎస్వో,రేగులగూడెం),ఎ రులాల్ (ఎఫ్‌బీఓ,నరసింహసాగర్),కల్పన (ఎఫ్‌బీఓ – కోర్టు డ్యూటీ),రాంబాబు (ఎఫ్‌బీఓ),మోహన్ (ఎఫ్‌బీఓ) పాల్గొన్నారు.

# డిప్యూటేషన్‌లో ఇష్టానుసారం వ్యవహారంపై ఎం ఈ ఓ పై సర్పంచులు గరం గరం.

**ఎర్రుపాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త.**

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సమీక్ష సమావేశం లో, మండలంలో నాలుగు ఫ్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు కాగా ఉపాధ్యాయుల ఎంపికలో విద్యాశాఖ అధికారి మురళీమోహన్రావు తన ఇష్టానుసారంగా వ్యవహరించి తనకు నచ్చిన అభ్యర్థులకు మార్కులు ఎక్కువ వేసి అవకతవకలకు పాల్పడినట్లు సర్పంచ్ లు గరంగరంగ ఆరోపించారు. మండల కేంద్రమైన ఎరుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంఎస్ఎస్ శారదాదేవి అధ్యక్షతన శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమర్పించారు. సమావేశంలో పలువురు సర్పంచులు మండల విద్యాశాఖ



అధికారి మురళీమోహన్‌రావు తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, పలు అంశాలలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సమస్యలపై ఎంఈఓను నిలదీశారు. కనీసం సర్పంచులు తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు సూచించిన సమస్యల పరిష్కారానికి స్పందించకపోవడం సరికాదని పేర్కొన్నారు. కొన్ని గ్రామపంచాయతీల పరిధిలోని పాఠశాలల అభివృద్ధి పనులకు సంబంధించి సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలలో గ్రామ పంచాయతీలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల అభివృద్ధి, వివిధ శాఖల ప్రగతి తదితర అంశాలపై చర్చించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల ప్రత్యేక అధికారి ఫిరంగి, తహసీల్దార్ సునీతా ఎలిజబెత్, ఎంపీడీవో ఎం.ఎస్.ఎస్. శారదాదేవి, ఎంపీఓ కృష్ణ, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## అన్నారుగూడెంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన



**తల్లాడ ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామపంచాయతీలో ఇంకుడు గుంతల నిర్మాణానికి సర్పంచ్ గుడ్ల ప్రభాకర్ రావు శనివారం శంకుస్థాపన చేశారు గ్రామ అభివృద్ధి లో భాగంగా వర్షపు నీరు వృధాగా బయటకు వెళ్లకుండా భూమిలో ఇంకడం ద్వారా భూగర్భ జలాలు పెంపుకు ఇంకుడు గుంతలు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు కార్యదర్శి టి వెంకటేశ్వర్లు ఇస్నేపల్లి శ్రీను ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్ తంబళ్ల రమేష్ ఇసునేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరులో బిఆర్ఎస్ యువజన విభాగం భారీ ర్యాలీ

## జీవో 97ను రద్దు చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22:**

పాలిటెక్నిక్ విద్యార్థుల ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాలను దెబ్బతీసేలా ఉన్న జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల బీ ఆర్ ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు, మండల యువజన విభాగం అధ్యక్షుడు బోశెట్టి రవి ప్రసాద్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.




ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. జీవో 97 వల్ల చదువుకునే యువత జీవితాలు అయోమయంలో పడే ప్రమాదం ఉందని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం




ఆడవద్దని హితవు పలికారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం, జీవో 97 రద్దయ్యేంత వరకు బీ ఆర్ ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పద్దం శ్రీనివాస్, గద్దల రామకృష్ణ, గుడ్ల రంజిత్, జక్కం రంజిత్, ఆవుల శ్రీను, బోయిల్ల రాజు, డేగల సంపత్, గాజుల కార్తీక్ పాల్గొన్నారు

## ఉన్నత స్థితి లక్ష్యంగా విద్యార్థులు దృష్టి సారించాలి

**మధిర ఆగస్టు 22 ప్రభాతవార్త**

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు లక్షయంగా విద్యనుభ్యశిస్తూ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని మధిర రూరల్ సీఐ డి మధు సూచించారు. శనివారం శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ డే కార్యక్రమం



స్థానిక రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించారు. విద్యా సంస్థల అధినేత అనిల్ కుమార్ నెహ్రూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా సద్వినియోగం చేసుకొని తరగతి గదుల్లో అధ్యాపకులు బోధించే అంశాలను క్రోడీకరించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. సోషల్ మీడియా సెల్ ఫోన్ ఇంటర్నెట్ ప్రభావం వ్యసనాలు విద్యార్థుల తీవ్ర ప్రభావం చూపుతున్న ప్రస్తుత పరిస్థితులకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ లక్ష్యసాధన దృష్టి సారించాలన్నారు. గ్లోబలైజేషన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు విద్యార్థుల ప్రతిభ కౌసల్యంపై ఆధారపడి మాత్రమే ఉంటుందని దీనిని విద్యార్థులు గుర్తించాలని ఆయన హితబోధ చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువులే విద్యార్థుల భవిష్యత్తుకు మూలమని ప్రతి ఒక్కరిని గౌరవించడంతోపాటు సామాజిక బాధ్యతను కుటుంబ నేపథ్యాలను స్నేహపూర్వక సంబంధాలను నిలకొలుపుకుంటూ నేటి యువత దేశ భవిష్యత్తుకు మానవ వనరులుగా ఉపయోగపడాలని పట్టణ ఎస్సై కవిత విద్యార్థులకు సూచించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి రమేష్ అధ్యక్షత కొనసాగిన కార్యక్రమాలలో సభ అనంతరం విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకునే విధంగా సాంప్రదాయ నుత్యాలు అందరిని అలరించే విధంగా కార్యక్రమం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓసీ లో అమ్మవారి అష్టమ వార్షికోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్ జీ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లోని శ్రీ విజయదుర్గా (మైసమ్మ) ఆలయంలో 8వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం నాటి ముగింపు వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏరియా టీబీజీకేఎస్యైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో యూనియన్ నాయకులు మునిగేల నాగేశ్వరరావు, మురళీకృష్ణ, పి.కె. నాగరాజు, దిశెట్టి రమేష్, మస్తాన్, సొసైటీ డైరెక్టర్ బీరయ్య, ఫిట్ సెక్రటరీ కటారి ప్రసాద్, శ్రీహరి, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐటీఐ అప్రెంటిస్ రవి కిషోర్‌ను పరామర్శించిన పీకేఓసీ 2 ఎలక్ట్రికల్ డీసీ బేస్ వర్క్‌షాప్ ఉద్యోగులు మానవతా దృక్పథంతో రూ. 20వేలు ఆర్థిక సాయం అందించారు. డీ సీ సెక్షన్ ఇన్‌చార్జ్ . శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న బాధితుడికి అండగా నిలిచిన ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని ప్రశంసించి, రవి కిషోర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన ఉద్యోగులకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్, జానకి ప్రసాద్, కరుణాకర్,. హబీబుద్దీన్, చంద్ర కుమార్, వెంకటేశ్వర్లు, సందీప్, నాగరాజ్, నరేందర్, ఉమాశంకర్ పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా గేట్ వాల్ ఛాంబర్

**కల్లూరు, ఆగష్టు 22, ప్రభాతవా ర్త**

మండల పరిధిలోని పేరువంచలో పేరువంచ టు నారాయణపురం కొర్లగూడెం వెళుతున్న రహదారి వెంట గేటు వాల్ ఛాంబర్ ప్రమాదకరంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. దానిపై మూత వేసి ప్రమాదాన్ని నివారించాలని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వేడుకుంటున్నారు. తరచూ ఈ రహదారిపై నారాయణపురం, కొర్లగూడెం, పేరువంచ గ్రామాల వారు నిత్యం తిరుగుతుంటారని ప్రమాదకరంగా ఉన్న గేట్ వాల్ ఛాంబర్ పై మూత వేసి ప్రమాదం జరగకుండా నివారించాలని సర్పంచ్ మరియు కార్యదర్శిని పాలకవర్గాన్ని కోరుతున్నారు. కార్య దర్శిని వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



# ప్రభుత్వ విద్యకై బడులకు విద్యార్థులు దూరం

### కిలోమీటర్లోపు విద్యుత్ లైన్లతో కనెక్షన్ ఇక ఉచితం

### ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశంలోసర్పంచులు ప్రశ్నలు

**మధిర ఆగస్టు 22 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై క్షేత్రస్థాయిలో వాటి ప్రగతిపై సర్పంచులు ప్రశ్నలు సంధించారు. శనివారం మధిర మండల పరిషత్ సమీక్ష సమావేశం ఎంపీడీవో బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కోఆపరేటివ్ అధికారి గంగాధర్ ప్రత్యేక పరిరక్షణ అధికారిగా హాజరయ్యారు. విద్యాశాఖకు సంబంధించి ఎంఈఓ... మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం తో పోలిస్తే ఈ ఏడాది ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల చేరిక శాతం తగ్గిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం ప్రస్తుతం అల్పాహారం పూర్తి స్థాయిలో అందిస్తున్నట్లు తెలిపారు. దేశినేని పాలెం స్కూల్ లో ఒక్క విద్యార్థి మాత్రమే ఉండడంతో పాఠశాల మూసివేసే పరిస్థితి నెలకొన్నదని ఇదే పరిస్థితి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్నదన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలపై ఉన్న ఆసక్తి ప్రభుత్వ పాఠశాలలపై లేకపోవడంతోనే ఇటువంటి పరిస్థితి నెలకొన్నదని ఆయన పాఠశాలల పరిస్థితిని వెల్లడించారు. దీనిపై ఖమ్మంపాడు సర్పంచ్ బట్ట అంజన్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే పరిస్థితి నెలకొన్నదని దీనికి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వ ఉద్యోగులు టీచర్లు పట్టణ ప్రాంతాలకు పరిమితం కావడం గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు లేకపోవడం కారణంగా పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్య అందించే దిశగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పై దృష్టి సారించడం ద్వారా విద్యార్థులంతా రాబోయే విద్యా సంవత్సరంలో చేరే అవకాశం ఉంటుందని అన్నారు .సమావేశంలో ప్రధానంగా ప్రస్తుతం రైతాంగానికి అవసరమైన యూరియా విడుదల ప్రక్రియల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ సబ్సిడీ తదితర అంశాలపై మహాదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచార రీతిలో క్షేత్రస్థాయిలో ఎక్కడ కనిపించడం లేదని ఏవో సాయి దీక్షి త్ ని ప్రశ్నించారు. దీనిపై ఏవో సమాధానం ఇస్తూ జిల్లాలో ప్రథమంగా మండలంలో రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకొచ్చామని యాప్ ద్వారా సొసైటీలలో కూడా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ కి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని దీనిపై మండలంలో ఏ మేరకు అమలు చేస్తున్నారన్న అంశంపై దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాస్ రూరల్ ఏఈ మైథిలిని ప్రశ్నించారు. సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న సిరిపురం గ్రామంలో కూడా నేటి వరకు పూర్తిస్థాయిలో పనులు జరగకపోవడంపై సిరిపురంసర్పంచ్ దుంప లక్ష్మి ప్రశ్నించారు. దీనిపై రూరల్ పట్టణ ఏ ఈ అనిల్ సమాధానం ఇస్తూ మండలంలో విద్యుత్ కనెక్షన్లు అవసరమైన గృహ వినియోగదారులకు రైతులకు కిలోమీటర్ వరకు విద్యుత్తు లైను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సోలార్ గ్రీన్ పవర్ సంబంధించి మండలంలో ఇప్పటివరకు ప్రత్యేకంగా ప్రాజెక్టు అమలు చేయడం లేదని సిరిపురంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. హార్టికల్చర్ ద్వారా ఆసక్తి కలిగిన రైతాంగానికి సబ్సిడీపై ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు అలాగే పండ్ల తోటలు సాగు చేసే రైతులకు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలిపారు. ఇల్లూరు సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రామం నుండి కొనతమాత్కూరు గ్రామాలను అనుసంధానం చేస్తూ ఏటిపైనిర్మించిన బ్రిడ్జి అసంపూర్తిగా మిగిలిపోయిందని దీనిని పూర్తి చేయాలని కోరారు. అలాగే పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకుండా మిగిలిపోయిన లిఫ్ట్ పనులను చేపట్టాలని గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన 20 ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సమీక్షలో అధికారులను సర్పంచ్ ఆదిలక్ష్మి కోరారు. సాదాసీదాగా కొనసాగిన ఈ సమీక్ష సమావేశంలో అధికారులు ప్రగతి నివేదికలను తూ తూ మంత్రంగా సమర్పించడం జరిగినట్లు తెలిసింది. సమావేశం అనంతరం ప్రత్యేక అధికారి గంగాధర్ మాట్లాడుతూ సర్పంచులు లేవనెత్తిన అంశాలపై సమస్యలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయనున్నట్లు వెల్లడించారు. సమీక్షకు మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.







# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

### సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర...

**సత్తుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త**

సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్థానిక బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి శనివారం సందర్శించారు.100 పడకల కొత్త ఆసుపత్రి భవనం అందుబాటులోకి రావడంతో పాటు సుమారు 17 మంది వైద్యులు ఉన్నప్పటికీప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందకపోవడంబాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అన్నారు.కొంతమంది వైద్యులు విధులకు సమయానికి హాజరు కావడం లేదని, మరికొందరు ముందుగానే విధుల నుంచి వెళ్లిపోతున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని సండ్ర తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయనిపేర్కొన్నారు. నిరుపేదలు, సామాన్య ప్రజలే ప్రధానంగా ఆశ్రయించే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు ఉండటం సరికాదన్నారు.ఆసుపత్రిలో మంచినీటి సదుపాయం సక్రమంగా లేకపోవడం, మృతదేహాలకు సకాలంలో పోస్టుమార్టం నిర్వహించకపోవడం వంటి సమస్యలపై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని సండ్ర తెలిపారు.ఇటీవల రేజర్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పాము కాటుకు గురైన అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, సుమారు రెండున్నర గంటల పాటు యాంటీ స్నేక్ వెనం (యాంటీడోట్) అందలేదనే ఆరోపణలు వచ్చాయనిసండ్రతెలిపారు. పరిస్థితి విషమించడంతో బాధితుడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయా లని సూచించారు. సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు న్యాయమైన వైద్యం అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకో వాలి. ఆసు పత్రిలోని సమస్య లను పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు అందించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. రేజర్ల పేషెంట్ కి సకాలంలో వైద్యం అందించామని రక్త పింజర కావడం వల్ల పేషెంట్ సీరియస్ ఉండటంతో ఖమ్మం రిఫర్ చేశామని ఏరియా సూపరింటెంట్ డాక్టర్ సురేష్ నారాయణనాయక్ వివరించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, బిఆర్ఎస్ నాయకులు ఎస్ హరికృష్ణారెడ్డి, దొడ్డ శంకర్రావు, వల్లభనేని పవన్, వీరపనేని రాధిక బాబి, షేక్ చాంద్ పాషా, పలువురు ఆ పార్టీ నాయకులు హాజరయ్యారు.



## జయశంకర్ గ్రౌండ్ అభివృద్ధికి శ్రీకారం

**రుద్రంపూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ అన్నారు. ప్రజల ఆరోగ్యం, క్రీడాకారుల అభివృద్ధి, యువతకు మెరుగైన క్రీడా వసతుల కల్పన లక్ష్యంగా సింగరేణి అధికారులతో పలుమార్లు సమావేశమై, గ్రౌండ్ మౌలిక వసతుల కోసం వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలు, వాకర్స్, క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. క్రీడలతో యువతలో ప్రతిభను వెలికితీయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. ట్రాక్ నిర్మాణ సమయంలో క్రీడాకారులు, వాకర్స్, క్రికెటర్లు, అభిమానులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రౌండ్ అభివృద్ధికి స్థానికులు, క్రీడాకారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.కొమురయ్య, ఈ.మోహన్‌రెడ్డి, ఎం.డి.సత్తార్ పాషా, మల్లికార్జున్, త్రిపాటి, హనుక్‌రాజ్, సత్యనారాయణ, హనుమంతరావు, దశరథం, రవి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, శివజయపాల్, సంజీవ్, విజయ్, సంజయ్ పాల్గొన్నారు.



# బాలల హక్కులు.. చట్టాలపై అవగాహన అవసరం

## మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి

**మణుగూరు ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతో పాటు రాజ్యాంగ విలువలు, ప్రాథమిక విధులు, తమ హక్కులు, బాధ్యతలు, బాలల రక్షణకు అమలులో ఉన్న చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మణుగూరు మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి సూచించారు. శనివారం మణుగూరులోని తెలంగాణ గిరిజన సంక్షేమ ఉన్నతీకరించిన రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో నిర్వహించిన న్యాయ అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగం పౌరులకు హక్కులతో పాటు దేశ సమగ్రతను కాపాడటం, ఇతరులను గౌరవించడం, ప్రజా ఆస్తులను పరిరక్షించడం వంటి ప్రాథమిక విధులను కూడా నిర్దేశించిందని వివరించారు. బాలలకు విద్య, భద్రత, గౌరవప్రదమైన జీవనం హక్కులని, వారిపై హింస, వేధింపులు, దోపిడీ జరిగినప్పుడు చట్టపరమైన రక్షణ పొందవచ్చని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం బాలికకు 18 ఏళ్లు, బాలుడికి 21 ఏళ్లు నిండకముందు వివాహం చేయడం చట్టవిరుద్ధమని చెప్పారు. బాలలను ప్రమాదకరమైన పనుల్లో నియమించడం, వారి చదువుకు ఆటంకం కలిగేలా శ్రమకు గురిచేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. పోక్సో చట్టం కింద 18 ఏళ్లలోపు బాలబాలికలకు లైంగిక వేధింపులు, దాడులు, అసభ్య ప్రవర్తన నుంచి ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. తమకు ఎదురయ్యే వేధింపులను భయంతో దాచకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా విశ్వసనీయ పెద్దల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, వీడియోల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు. అనంతరం మణుగూరు న్యాయవాదులు పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. టీనేజ్‌లో భావోద్వేగాలు, క్షణికావేశం ప్రభావంతో తీసుకునే నిర్ణయాలు ఒక్కోసారి చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వివరించారు. ఆ వయసులో తాము భావించేదే సరైనదనే భ్రమకు లోనుకాకుండా, ఏదైనా కీలక నిర్ణయం తీసుకునే ముందు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బాధ్యతగల పెద్దల సలహా తీసుకోవాలని సూచించారు. చిన్న వయసులో చేసే పొరపాటు చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున భావోద్వేగాల కంటే విచక్షణ, పరిపక్వతతో వ్యవహరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు కృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరంకి పద్మావతి, న్యాయవాదులు సావిత్రి, నరసింహారావు, భాస్కర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ రాణి, ఎంఎల్ఎస్సీ కోఆర్డినేటర్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## మార్రేళ్లపాడు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 22:**

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి మార్రేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించి, రైతులకు త్వరితగతిన సాగునీరు అందించడమే లక్ష్యంగా రాత్రింబవళ్లు అధికారులతో మమేకమై రైతులకు నీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. తుమ్మలచెరువుకు నీటిని అందించడంతో పాటు రైతులకు మేలు జరిగేలా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేసి రైతులకు నీరు అందించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ ఊసా అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కంటెం నవీన్, కంబనీ సత్యనారాయణ, సైట్ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 97ను వెంటనే రద్దు చేయాలి. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ను కాపాడాలి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 22:**

విద్యార్థుల భవిష్యత్తు తో చెలగాటమాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని అశ్వాపురం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ గోపిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాత్రికేయులతో వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రా ష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ పై అనిశ్చితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్య అనేది పేద, మధ్యతరగతి విద్యార్థు లకు సాంకేతిక



విద్యను అందిస్తూ, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించే ముఖ్యమైన విద్యా విధానమని పేర్కొన్నారు. అలాంటి విద్యా వ్యవస్థను హఠాత్తుగా మరో విభాగంలో విలీనం చేయడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవి ష్యత్తు అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఏర్పడిందని సూదిరెడ్డి సులక్షణ గోపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీవో97పై పునరాలోచించి, దానిని నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, పాలిటెక్ని క్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ విద్యార్థి విభాగం తరఫున పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## గొందిగూడెం లో పశువైద్య శింబిరం.



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 22:**

అశ్వాపురం మండల పశు వైద్యాధికారి ఫర్హానా, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి నేతృత్వంలో పశువులకు సంతానోత్పత్తి సమస్యల పరీక్షలు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకా శిబిరం నిర్వహించారు. మండలం లోని గొందిగూడెం గ్రామ పంచాయతీ లో పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్థానిక సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువుల సంతానోత్పత్తి సమస్యల పరీక్షలు మరియు చికిత్స, గర్భ నిర్ధారణ పరీక్షలు, ఎదకు రాని / పదేపదే ఎదకు వచ్చే పశువులకు వైద్య సేవలు, కృత్రిమ గర్భధారణ ప్రజనన సంబంధిత సేవలు, ఆవులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు పశువుల ఆరోగ్యంపై అవసరమైన సలహాలు సూచనలు రైతులకు వైద్యులు అందచేశారు. వెటర్నరీ వైద్యులు మరియు పశువైద్య సిబ్బంది పాల్గొని పశువులకు అవసరమైన, పరీక్షలు, చికిత్సలు మరియు టీకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 22:**

అశ్వాపురం మండలంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వేడుకలను నిర్వహిస్తున్న చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు మడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండల కేంద్రంలోని సెయింట్ థామస్ చర్చ్‌లో శనివారం చిరంజీవి వికలాంగుల, వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులు, వృద్ధులకు 25 కేజీల బియ్యం, పాలు, పండ్లు, బ్రెడ్



పంపిణీ చేసి మానవతా సేవను చాటుకున్నారు. ఈ సందర్భంగా మడిపల్లి రమేష్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి సేవా స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి సతీష్, అద్దంకి పాపారావు, శెట్టి సురేష్, కర్కపల్లి డేవిడ్ మేకల భాస్కర్, సిస్టర్ మార్త, సత్యవతి, బానోత్ విజయ్, రాసాల లింగస్వామి, చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామ కమిటీ లిస్టు అందజేత

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 22:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కు అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ కమిటీల జాబితాను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో కమిటీల వివరాలను జిల్లా అధ్యక్షురాలు తోటాదేవి ప్రసన్నకు అందజేశారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా కమిటీలను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె



కేశవరెడ్డి, ఎస్కె గాలిబ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంకుడు గుంతలు మంజూరు

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచా యతీలకు 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంటింటా ఇంకుడు గుంతలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ శనివారం తెలిపారు. 113 సోఫిట్లు, 60 కమ్యూనిటీ సోఫిట్ లు మం జూరైనట్టు తెలిపారు. ఆయా పనులను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన చేపట్టి పనులను వేగవంతంగా నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ విషయంలో ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి అ న్నారు. మురికి కాలువలు చివర నీళ్ల నిలిచి ఉన్న దగ్గర సోఫిట్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పి ఆర్ ఏ ఈ కేశవరావు, ఏవో బి.తారా దేవి, ఏపీవో అద్దం కి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం

## విద్యార్థులతో కలిసి భోజనం వసతులు విద్యాబోధనపై ఆరా విద్యార్థులు రాత్రివేళ బయటకు వెళ్లడంపై ఆగ్రహం

ఇల్లందు, ఆగస్టు 22, ప్రభాతవార్త:

విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు,





నాణ్యమైన విద్యాబోధనలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు ఇల్లందు మండలంబొజ్జాయిగూడెంలోని ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా వసతి గృహానికి చేరుకున్న ఎమ్మెల్యే వసతిగృహంలోని పరిసరాలు, వంటశాల, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనంవిద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆరా తీశారు. భోజనం తయారు చేస్తున్న ప్రదేశాన్ని, వడ్డించే ప్రాంతాన్ని పరిశీలించి పరిశుభ్రత, భోజన నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం,



మెనూ, ఇతర సౌకర్యాలపై నేరుగా వారినే అడిగి తెలుసుకున్నారు.

# సంధ్య మరణానికి కారకులపై చర్యలు తీసుకోవాలి

ఇల్లందు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

ఖమ్మం డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న డోలి సంధ్య బలవన్మరణానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆమె మరణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. సంధ్య కుటుంబ సభ్యులను టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించిన ఆయన మాట్లాడుతూ.. కష్టపడి గ్రూప్4 ఉద్యోగం సాధించి, అనంతరం గ్రూప్2



ద్వారా డిప్యూటీ తహసీల్దార్‌గా ఎదిగిన సంధ్య ఇలా అర్ధాంతరంగా మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంధ్య మరణానికి దారితీసిన పరిస్థితులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మానవతా దృక్పథంతో రాష్ట్రంలోని ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు స్పందించి సంధ్య కుటుంబానికి న్యాయం జరిగేలా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఇల్లెందు నియోజకవర్గ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు మనుబోతున్న నరసయ్య, దాసరి గోపాలకృష్ణ, గొగ్గల రాజేష్, అప్పల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందుకు రైలు పునరుద్ధరించాలి



ఇల్లందు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణానికి రైలు సర్వీసును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కంచర్ల శ్రీనివాస్ చేపట్టిన దీక్షకు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, కార్యదర్శివర్గ సభ్యురాలు చంద్ర అరుణ సంఘీభావం తెలిపారు. శ్రీనివాస్‌తో పాటు జిక్కి రామ్మూర్తి గౌడ్ కూడా దీక్షలో పాల్గొంటున్నారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన ఇల్లెందు బొగ్గు గనులకు పుట్టినిల్లుగా ఉన్నప్పటికీ పట్టణానికి రైలు సౌకర్యం లేకపోవడం బాధాకరమన్నారు. వందే భారత్, బుల్లెట్ రైళ్లకు ప్రాధాన్యం ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ నియోజకవర్గమైన ఇల్లెందుకు కనీసం ప్యాసింజర్ రైలును కూడా పునరుద్ధరించకపోవడం అన్యాయమన్నారు. ఇల్లెందు ప్రజలు రైలు ప్రయాణం కోసం మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం, విజయవాడ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గాంధీపురం నుంచి ఇల్లెందు వరకు సుమారు 5-6 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను నిర్మించి రైల్వే మార్గాన్ని అనుసంధానం చేస్తే కొత్తగూడెం, మణుగూరు వైపు వెళ్లే రైళ్లతో పాటు సింగరేణి కాకతీయ సూపర్‌ఫాస్ట్ వంటి రైళ్లను ఇల్లెందు మీదుగా నడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ఎంపీలు, మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు సమన్వయంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఇల్లెందుకు రైలు సర్వీసును పునరుద్ధరించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. పునర్విభజనలో ఇల్లెందు నియోజకవర్గాన్ని మూడు జిల్లాలకు విభజించడంతో ప్రజలు పరిపాలనా పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇల్లెందుకు సీతారామ ప్రాజెక్టు నీటిని అందించడంతో పాటు నియోజకవర్గంలోని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్, ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, పెళ్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులు చదువు పైనే ప్రత్యేక దృష్టి సారించాలి.

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.

గుండాల ఆగస్ట్ 22 ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఈ ఎం ఆర్ ఎస్, గురుకులం, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించి భవిష్యత్ పై దృష్టి సారించి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం ఈఎంఆర్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఇటీవల జరిగిన ఆందోళన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశమై సంఘటనలపై వివరాలు సేకరించారు. విద్యార్థిని, విద్యార్థులు మీ గ్రామాన్ని మీ తల్లిదండ్రులను వదిలి చదువుకోవడానికి వచ్చారని, గురువులనే తల్లిదండ్రులుగా భావించి బాగా చదివి వృద్ధిలోకి రావాలన్నారు. మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకం పెట్టుకొని బాగా చదివి ప్రయోజకులు కావాలని కోరుకుంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తుకై కలలు కనాలని బాగా శ్రమించి మీరు అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని సూచించారు. ఉపాధ్యాయుల సైతం విద్యార్థుల పట్ల వివక్షత చూపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ మండలాలు గ్రామాలు జిల్లాల నుండి ఎంతో శ్రమపడి తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ చదువుకోవడానికి వచ్చినప్పుడు అందరూ సమన్వయంతో ఉండి చదువుకోవాలని నీది నాది అనే భావనలు ఎవరు మనసులో పెట్టుకోకుండా అందరూ కలిసి చదువు పైనే ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని పిల్లలు ఎటువంటి ఆలోచనలు మనసులో పెట్టుకోకుండా ఉండేలా వారికి ప్రతిరోజు వారి భవిష్యత్తుకు సంబంధించిన



అంశాలు తెలియజేస్తూ ఉండాలని ఆదేశించారు. దేవాలయం లాంటి విద్యాలయాలలో పోలీసులు ప్రవేశించకూడదని, వారు ప్రవేశించారు అంటే కొంత తేడా ఉన్నట్లేనని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని ఏ విధమైన సంఘటనలు జరిగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి కూడా వెనకాడమని, విద్యార్థులందరూ సమన్వయంతో ఉండాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు కానీ విద్యార్థినీ విద్యార్థులకు కానీ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఇల్లందుఅర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటారు ఆదివాసీ నాయకుడు పెండకట్ల యాకయ్య. లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధి లోని కొమ్ముగూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో ఇల్లు పూరిగా దగ్ధమైన కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సాయాన్ని అందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న యాకయ్య గ్రామానికి వెళ్లి 150 కిలోల బియ్యంతో పాటు రూ.3,000 నగదు ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆపద సమయంలో అందరూ బాధిత కుటుంబాలకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సలీం, శోభన్, నరేష్, రవి తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# అర్ధరాత్రి అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



గుండాల ఆగస్టు 22 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముత్తాపురం ఏకలవ్య గురుకుల పాఠశాల లో ఆదివాసీ విద్యార్థుల మీద జరుగుతున్న వికృత శేష్టలు అధికార్లు చూసారు. ఆదివాసీ సంఘాల పోరాటాలకు న్యాయం చేస్తారు అని భావిస్తున్నాం... లేని యెడల ఐటీడీఏ కార్యాలయం ముట్టడి చేయడానికి కుడా వెనుకాడం అని తుడుం దెబ్బ జాతీయ కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ సంబంధిత అధికారుల విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసి విద్యార్థుల పట్ల బంజారా కి సంబంధించిన ఉపాధ్యాయులు విచక్షణారహితంగా వ్యవహరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వి సి దొర. పూనెం రమణ బాబు తదితరులు పాగోన్నారు

# మిర్చి సాగును ప్రారంభించిన రైతులు

కల్లూరు, ఆగష్టు 22, ప్రభాతవా ర్త



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో మిర్చి సాగును రైతులు ప్రారంభించారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి ,పెద్ద కోరుకొండి, పోచవరం, తాళ్లూరు వెంకటాపురం, బత్తులపల్లి, ముచ్చవరం, పాయపూరు, మర్లపాడు, దారుక బంజర్, తదితర గ్రామాలలో 1200 ఎకరాలలో 500 మంది రైతులు సాగుకు సిద్ధమయ్యారు. మండలంలో రైతులు తమ యొక్క పెట్టుబడి ప్రణాళికలతో ఖరీఫ్ సీజన్లో ఈ పంటను ప్రారంభించారు. గత రెండు మూడు రోజుల నుంచి పడుతున్న వర్షానికి గాను రైతులు మిర్చి పంటకు సాగుకు సిద్ధమయ్యారు.

# జాతీయ రహదారిపై బైఠాయించి బిఆర్ఎస్ రాస్తారోకో

**దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



బిఆరఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు పిలుపు మేరకు శనివారం మందలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద బిఆరఎస్నాయకులు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 97 రాష్ట్రంలోని పాలిటెక్నిక్ (డిప్లొమా) విద్యా వ్యవస్థను, కళాశాలలను˘యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, ˘శక్తి స్కీమ్లో విలీనం చేయడానికి ప్రతిపాదించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన శక్తి స్కీమ్ తొలగించాలంటూ నాయకులు డిమాండ్ చేసారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవో97ను వెనక్కి తీసుకోవాలని, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు నేరుగా బీటెక్ సెకండ్ ఇయర్లో చేరే లేటరల్ ఎంట్రీ అవకాశం యథావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటి భరత్ కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మండవ సత్య, దారా యుగుందర్, రావుల శ్రీనివాసరావు, జంగం, గాజుబోయిన యేసు బాబు, తుమ్మల లక్ష్మణరావు, సోయ్యం సత్యవతి, బుడే, అబ్దుల్ జిన్న, దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నున్న రామకృష్ణను పరామర్శించిన తుమ్మల

**దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం మండల నాయకులు నున్న రామకృష్ణను పరామర్శించారు. ఆయన ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గండుగులపల్లిలో ఆయన నివాసంలో పరామర్శించిన తుమ్మల ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన



**దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రతీరోజు ప్రజాలనలో భాగంగా శనివారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజలు అందజేసిన వినతిపత్రాలు, దరఖాస్తులను స్వీకరించి, వాటిలోని అంశాలను పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను వివరించిన సందర్భంగా వాటిని పూర్తిగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. తక్షణమే పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## పెన్షనర్లకూ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సేవలు అమలుకు శ్రీకారం

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

ఉద్యోగ ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు ప్రజా పాలన ప్రభుత్వం కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్య సేవలు అందిస్తుందని ఎస్ టి ఎఫ్ కామేపల్లి మండల బాధ్యులు సపావట్ కిషన్ నాయక్ శనివారం తెలిపారు.వైద్య సేవలు అమలు కు సర్కారు శ్రీకారం చుట్టినందుకు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం అందించేందుకు పూనుకోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఎంతగానో ప్రయోజనం కలగనుందని కిషన్ నాయక్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఉపాధ్యాయ సంఘం ఎస్ టి ఎఫ్, టి జి టి టి ఎఫ్ శాఖల పక్షాన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.సైదులు, ఎం.రాములు,ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలి:బిఆర్ఎస్



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ను దెబ్బతీసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీఆరఎస్ పార్టీ పిలుపు మేరకు మండల పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో 97తో పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ దెబ్బతింటుందని, విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవద్దని, పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేఈ నల్ల జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ బీఆరఎస్ పార్టీ కౌన్సిలర్ భూక్యా ఉదయ జ్యోతి ఆధ్వర్యంలో అశ్వారావుపేట తహసీల్దార్కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆరఎస్ పార్టీ నాయుకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై వ్యక్తి మృతి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



పాము కాటుకు గురై వ్యక్తి మరణించిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఖమ్మంపాడుకు చెందిన పండు చినరాముడు(36) పొలం పనులకు వెళ్ళగా పాము కాటుకు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతన్ని పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం తరలిస్తుండగా చినరాముడు మరణించాడు. పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆలయంలో వైభవంగా నిత్య కళ్యాణం

**యాదగిరిగుట్ట ఆగస్టు 22, (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానం లో శని వారం స్వామి అమ్మ వార్లకు ఆలయ అర్చకులు ఘనంగా నిత్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి అమ్మ వార్ల కు ఉదయం పంచామృతా లతో అభిషే కించి, పట్టు వస్త్రాలను ధరింపజేసి, వివిధ రకాల పుష్పమాలి కలతో శోభాయ మానంగా అలంకారం చేశారు. అనంత రం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేసి వేదమంత్రాలతో కళ్యా ణాన్ని ప్రారంభించారు. కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామి అమ్మవార్లకు ఎదురుగ సుదర్శనం, నార సింహం, మహాలక్ష్మి తదితర హోమం క్రియలు చేశారు. కళ్యాణం అనంతరం ప్రత్యేక సేవలు ఆదిష్టింపజేసి మంగ ళ వాయిద్యా లతో ఆలయ తిరుమల వీధులలో ఊరే గించారు.ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యు లు, సురేంద్ర ఆచార్యు లు, మాధవా చార్యులు, శ్రీధరా చార్యులు, వేద పండితులు, అర్చకులు అధికారులు వాసం వెంకటేష్ , నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**దమ్మపేట రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త**

:తెలుగు సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిరంజీవికి అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి తెలుగు ఇండస్ట్రీలో మకుటం లేని మహారాజుగా, మంచి మనసున్న మనిషిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అభిమానులకు, స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. రక్తదానం, నేత్ర దానం ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతోమందికి ప్రాణదానం చేశారన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి మన తెలుగు సినీ ఇండస్ట్రీలో ఉండటం మనందరికీ గర్వకారణం అని తెలియజేశారు. ఆయన నటనకు సేవా కార్యక్రమాలను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పద్మ విభూషణ్, పద్మభూషణ్, రఘుపతి వెంకయ్య నాయుడు, ఉత్తమ నటుడు ఇలాఎన్నో అవార్డులను ప్రదానం చేశాయన్నారు. ఆయన మరిన్ని సినిమాలు చేసి తెలుగు ప్రేక్షకులను అలరించాలన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగట్ల సత్యంబాబు, గట్ల శ్రీనివాసరావు, దాస రోజు రామారావు,వి.జగన్, డి.రంజిత్, వరప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్లో మన ఎమ్మెల్యే మన బడి



**దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే, మన బడి అనే కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువు నైపుణ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలియజేస్తూ, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా అంశాలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు టిఫిన్/భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆరా తీశారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈద్దప్ప, మాజీ సర్పంచ మడకం రాజేష్, మాజీ సర్పంచ్ కారం సుధీర్, తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# రాజబొల్లారం తండా పాఠశాలకు భవనం కావాలి



కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

:రాజబొల్లారం తండా ప్రాథమిక పాఠశాలలో ఇరుకైన గదుల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శాశ్వత పాఠశాల భవనం నిర్మించాలని టీపీసీ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. .వినతిపై ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం పట్ల డాక్టర్ భట్టు నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు నాయక్, కౌన్సిలర్ అభ్యర్థి నరేందర్ నాయక్, మాజీ సర్పంచ్ మంగ్యా నాయక్, గోపి నాయక్, చందర్ నాయక్, రవి నాయక్, నరేష్ నాయక్, బాలరాజ్ నాయక్, ఆకాష్ నాయక్, సంతూర్ నాయక్,రమేష్ నాయక్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీఓ..



.ఏన్కూరు,ఆగస్టు 21, ప్రభాత వార్త

తిమ్మారావుపేట సెక్టార్‌లోని అంగన్వాడీ కేంద్రాలను కామేపల్లి ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ..క్రిష్టి పాటి ఉమా తనిఖీ చేశారు.కేంద్రాల నిర్వహణ..చిన్నారులకు అందుతున్న సేవలు..సిబ్బంది పనితీరును ఆమె వ రిశీలించారు.పిల్లల హాజరు..పరిసరాల పరిశుభ్రత..పౌష్టికాహారము..రికార్డుల నిర్వహణ వంటి పలు అంశాలను క్షుణంగా ఆమె తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రాలకు హాజరవుతున్న చిన్నారుల సంఖ్య..వారి రోజువారి హాజరు న మోదును ఆమె పరిశీలించారు .కేంద్రాలకు ప్రతి చిన్నారికి ప్రభుత్వం నిర్దేశించిన సేవలు..అందేలా చర్యలు తీసు కోవాలని ఆమె సూచించారు. కేంద్రం లోపల..బయట పారిశుధ్య పరిస్థితులను మెరుగ్గా ఉంచాలని సిబ్బం దికి ఆమె సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు పంపిస్తున్న ఆహారం నాణ్యతంగా..ప్రభుత్వ మార్గదర్శ కాలు అనుగుణంగా ఉండాలని ఆమె సూచించారు. కేంద్రాల్లోని స్టాక్‌ను తనిఖీ చేసిన సీడీపీఓ..చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత..నిల్వలు.. మెనూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళల కు అందించే ఆహార పదార్థాలను తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,సూపర్‌వైజర్ భవాని, పాల్గొన్నారు.

## 12వ వార్డులో రోడ్డు సమస్యకు పరిష్కారం

## ఐర్లాండ్‌లో ఉంటూనే వార్డు సమస్య పరిష్కారానికి చర్యలు

వైరా టౌన్ ఆగస్టు 22 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో రోడ్డు వరదమయంగా మారడంతో సమస్య పరిష్కారానికి ఐర్లాండ్ లో ఉన్న కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఐర్లాండ్‌లో ఉన్నప్పటికీ, గత రెండు రోజులుగా మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావుతో ఫోన్ ద్వారా సమస్యపై చర్చిస్తూ వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజ్ఞప్తిపై స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కమిషనర్ రామచంద్రరావు 12వ వార్డులో రోడ్డు మరమ్మతు పనులకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా యూస్డ్ డస్ట్ గ్రావెల్‌తో రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.సమస్యపై స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టిన చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, కమిషనర్ రామచంద్రరావు లకు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ముచ్చర్ల బీసీ కాలనీలో రోడ్డును పరిశీలించి నఎంపీడీవో



కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లోని బీసీ కాలనీలో విబిజీ రామ్ జీ పథకం కింద రూ.5 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు ను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవరావు లు స్థానిక సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తో కలిసి శనివారం పరిశీలించారు.వల్లా శ్రీను ఇంటి వద్ద నుండి వరి కొల్లు రాములు ఇంటి వరకు సిమెంట్ రోడ్డును నిర్మించనున్నారు.అందుకు సంబంధించిన ప్రాథమిక పనులను వారు పరిశీలించారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, బీసీ కాలనీవాసులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం

కారేపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త



గత కొన్ని నెలలుగా కారేపల్లి గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో గ్రామ స్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలు మార్లు సర్పంచ్ వీర ప్రతాప్ టోనీతో పాటు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విజ్ఞప్తి చేయగా ఎట్టికేలకు శనివారం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో లోవోల్టేజ్ సమస్య పరిష్కారం అయింది. లో వోల్టేజ్ సమస్యను అధిగమించడానికి ఏర్పాటు చేసిన 160 కె వి ఏ డి టి ఆర్ ను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సుమారు రెండు కోట్ల వ్యయంతో అంతర్ రహదారులు సీసీ నిర్మాణం పూర్తి చేశామన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కారేపల్లి లోనే 90 కి పైగా ఇందిరమ్మ ఇల్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ నాయకులు విద్యుత్ శాఖ ఏఈతో పాటుగా విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు.. పట్టించుకోని అధికారులు.

ఏన్కూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ఏన్కూరులో శనివారం పట్టపగలే వీధిలైట్లు వెలుగుతూ కనిపించాయి.పగటి సమయంలో వీధి లైట్లు వెలుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాల్సిన సమయంలో పగటి వేళల్లో వీధిలైట్లు వెలగడం వల్ల విద్యుత్ వృథా అవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పగటి సమయంలో వీధిలై ట్లు వెలగ కుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పలువురికి ఆర్థిక సహాయం

వైరా టౌన్ ఆగస్టు 22 (ప్రభాతవార్త)




వైరా బ్రాహ్మణపల్లి కి చెందిన చిన్నయ్య రెడ్డి కి విద్యా అవసరాల కొరకు 10 వేల ఆర్థిక సహాయం, మరియు గండగలపాడు గ్రామానికి చెందిన పూర్ణకాంటి లక్ష్మణుడు కి వైద్య ఖర్చులు కొరకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం, లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా మరియు గ్రేట్ విజన్, అవని మూడు క్లబ్ లు సంయుక్తంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఖమ్మం డి సి సి హెల్త్ సెల్ చైర్మన్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఉండ్రు శ్యాంబాబు,లయన్ సూతల వాసు,లయన్ శ్రీమతి ఉండ్రు వరలక్ష్మి, అలాగే పి ఎస్ టి లు కొల్లా రాంబాబు,ఉయ్యూరు రామకృష్ణ, గద్దె నీరజ, మరియు కొదుమూరి రవి, సుగ్గల మాధవి, జాలా పుల్లారావు, చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా



వైరా టౌన్ ఆగస్టు 22 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ లో ఇటీవల కురిసిన వర్షాలకు 12 .13 వార్డుల్లో రహదారులు బురదమయం కావడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానికులు బురద మయమైన రహదారుల్లో వరి నాటు వేసి నిరసన చేపట్టారు. దీంతో స్పందించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, కమిషనర్ రామచంద్ర రావు స్పందించి బురదమయంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ, వైరా మున్సిపాలిటీలో ఇటీవల కురిసిన వర్షాలకు 12..13 వార్డులు రహదారులు గోతులు మయంగా మారి స్థానిక ప్రజలు అవస్థలు పడ్డారని సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో సుమారు 5 లక్షల రూపాయల ఖర్చుతో మరమ్మతులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో సమస్యలపై తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను వెంటనే పరిష్కరించేదుకు కృషి చేస్తానని తెలిపారు. రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. బురదమయంగా మారిన రహదారులకు వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేయించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మురళీకృష్ణ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పంటల నమోదును పర్యవేక్షించిన కొంగర

కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంటల నమోదు కార్యక్రమాన్ని ఖమ్మం డివిజన్ సహాయ వ్యవ సాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు శనివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.వానాకా లం రైతు వారిగా పంటల నమోదు కార్యక్రమం ను వాలంటీర్ల సహాయంతో డిజిటల్ క్రాప్ సర్వే పంటల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడంతో ఆయన పరిశీలించి వాలంటీర్లకు పలు సూచనలు చేశారు.సమగ్రంగా పటిష్టంగా పంటల నమోదు ప్రక్రియను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి,కామేపల్లి ఏఈఓ బి.జగదీశ్వర్ పాల్గొన్నారు.

# నేడు రేపు సత్తుపల్లిలో 17 వ ఏఐటీయూసీ జిల్లా మహాసభలు

**హాజరుకానున్న ఎమ్మెల్యే కూనంనేని, ఏఐటియుసి జాతీయ,రాష్ట్ర నేతలు రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు వెల్లడి**




సత్తుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలో నేటి నుండి రెండు రోజులు పాటు ఏఐటీయూసీ 17వ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లుఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు వెల్లడించారు. స్థానిక వినాయక గ్రాండ్ హోటల్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ కేంద్రంలో తొలిసారిగా సిద్ధారం రోడ్ లోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ నందు ఈనెల 23 ,24 తేదీలలో జిల్లా 17వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు కార్మిక ప్రదర్శన అనంతరం కార్మిక చట్టాలపై దాడి లేబర్ కోడ్ ల ప్రభావం మన వంశంపై సెమినారు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సెమినార్ కు రాష్ట్ర ఏఐటీయూసీ నాయకులు పాల్గొనున్నట్లు తెలిపారు. 24వ తేదీన జిల్లా నలుమూలల నుంచి ఎంపిక చేయబడిన 500 మంది ప్రతినిధులతో మహాసభను నిర్వహించి ఉన్నట్లుఆయనవెల్లడించారు. ఈ మహాసభకు సిపిఐ శాసనసభ పక్ష నేత, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో పాటు , సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఐడీసీ చైర్మన్లు మువ్వా విజయ బాబు, ఏఐటియుసి రాష్ట్ర, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, సొంటి బాలరాజు , డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి లతోపాటు ప్రజా సంఘాల నేతలు హాజరుకానున్నట్లు నరసింహారావు పత్రికా ముఖంగా వివరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ , బి కే ఎం యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తడికమల్ల యోబు తదితరులు పాల్గొన్నారు.




## గ్రావెల్ రోడ్డు మంజూరు చేయండి

**సింగరేణి జిఎంను కలిసిన రైతు సంఘం నాయకులు**

సత్తుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త



సత్తుపల్లి సింగరేణి ఏరియా ప్రభావిత ప్రాంత గ్రామాలైన ఏంసూరు మండలం లింగపాలెం గ్రామంలో, తోటల్లో వెళ్లటానికి రహదారి సౌకర్యము లేక ప్రజలు నాన అవస్థలు పడుతున్నారని గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం చేసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ద్వారా ఇటీవల సింగరేణి సంస్థకు అందజేయడం జరిగిందని ఏం సూరు మండల రైతు సంఘం అధ్యక్షులు వెల్ది జగన్మోహన్రావు, డిసిసిబి డైరెక్టర్లు గొర్ల సంజీవరెడ్డి శనివారం సింగరేణి జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని ఎర్ర పెద్ద రామారావు పొలం నుంచి మోర్రంపూడి వెంకటేశ్వరరావు తోట వరకు 2 కిలోమీటర్లు దూరం, జొన్నాదుల పుల్లయ్య ఇంటి నుండి, వలసపల్లి రాఘవయ్య తోట వరకు రెండు కిలోమీటర్ల దూరం సరైన రోడ్డు లేకపోవడం వల్ల రాకపోకలకు, కనీసం ద్విచక్ర వాహనం వెళ్ళటానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొందని వారు జిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో ఎక్కువ ఎస్సి కులాలకు చెందినవారు చిన్న సన్నకారు రైతులు ఉన్నారని, కనీసం రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ ప్రాంతాన్ని గ్రావెల్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా, ఈ విషయం స్థానిక ఎమ్మెల్యేకు గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా తెలియజేయడం జరిగిందని జిఎం వెంకటాచారికి, జగన్మోహన్రావు, సంజీవరెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన జిఎం వెంకటాచారి త్వరలో రహదారి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# కిష్టారం ఓసీని సందర్శించిన డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లు

సత్తుపల్లి ఆగస్టు22 ప్రభాత వార్త

సత్తుపల్లిసింగరేణిఏరియాలోని కిష్టారం ఓసీని సింగరేణి డైరెక్టర్ పిపి కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ





వెంకటాచారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, మేనేజర్ బుడగం రామకృష్ణ తదితర అధికారులతో కలిసి కిష్టారం ఓసీని పరిశీలించారు. అనంతరం కిష్టారం ఓసీ క్యాంటీన్లో కార్మికులతో కలిసి మధ్యాహ్న సామూహిక భోజనంచేశారు. క్యాంటీన్లోని పరిస్థితులను, కార్మికులకు అందుతున్న సౌకర్యాలను కార్మికులను డైరెక్టర్ వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. కార్మికులందరికీ నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్ వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్, కిష్టారం ఓసిపిఓ ఏఎల్ఎస్వి సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ కే సోమ శేఖర రావు, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, జే వి ఆర్ సి హెచ్ పి ఎస్ సి సాయినాథ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్య ప్రకాష్, వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాస్, అధికారులు, కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలకు డ్యూయెల్ డస్క్ బెంచ్ లు వితరణ

కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



కల్లూరు స్థానిక మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ఈకం (యుఎస్ ఏ ) ఫౌండేషన్ వారి సౌజన్యంతో, స్ఫూర్తి ఫౌండేషన్ వారి సహకారంతో కల్లూరు మున్సిపాలిటీలో ఉన్న పాఠశాలలకు 50 డ్యూయెల్ డస్క్ బెంచ్ లు (సుమారు 3,50,000/) అందించడం జరిగింది. గతంలో కల్లూరు మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను స్ఫూర్తి ఫౌండేషన్ వారు సందర్శించగా కొన్ని పాఠశాలలో బెంచీలు లేక కింద కూర్చున్న విద్యార్థులను గమనించి సహృదయంతో ప్రస్తుతం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 8 ప్రాథమిక పాఠశాలలు కాలాలివాడ 7, గోపాలదేవబోయినపల్లి 10, కిష్టయ్య బంజర్3, పుల్లయ్యబంజర్8, వచ్చానాయక్ తండా8, హనుమాతండా3 తూర్పులోకవరం3, పడమట లోకవరం8 ఇవ్వటం జరిగింది. మరియు కల్లూరు మండలంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలకు కూడా త్వరలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఎంఈవో పద్మ తో పాటు స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చింతలపూడి కృష్ణ, మర్రెల వెంకటేశ్వరావు, ఉబ్బన వేణుబాబు, ముజీమ్, తెల్లపుట్ట రాంబాబు, వీరేంద్ర, అరవింద్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బాజీ నియామకం

సత్తుపల్లిఆగస్టు 22 ప్రభాతవార్త




జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులుగా కోమేపల్లి కాలనీకి చెందిన ఎస్. కె బాజీనియమితులయ్యారు. శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పు హనుమంతరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఎస్. కె బాజీకి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తూ, బీసీల సమస్యల పరిష్కారానికి ఎస్. కె బాజీ కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. నూతనంగా నియమితులైన ఎస్. కె బాజీ ప్రస్తుతం సింగరేణి సత్తుపల్లి ఏరియాలో ఐఎన్టీయూసీనాయకుడుగా కొనసాగుతున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, దేవుళ్ళ శీను, బీసీ సంఘం నాయకులు షేక్ ఖలీల్, రహీం, ఖాదర్ బాబా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా, డ్రగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కూసుమంచి, ఆగస్టు 22 (ప్రభాతవార్త) :**

మానవ అక్రమ రవాణా, మారకద్రవ్యాల ఉపయోగం ప్రస్తుతం సమాజానికి పెను సవాల్ గా మారిందని ప్రజ్వల ఫౌండేషన్ సీనియర్ కో ఆర్డినేటర్ శ్రావ్య శృతి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్లు హరీష్, నాగరాణి అన్నారు. శనివారం కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కూసుమంచిలో ప్రజ్వల ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, డ్రగ్ అబ్యూస్, సోషల్ మీడియా వినియోగం, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్వల ఫౌండేషన్ సీనియర్ కోఆర్డినేటర్ శ్రావ్య శృతి, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు హరీష్, నాగరాణి విద్యార్థులకు సమగ్రంగా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి..? దానికి గురయ్యే



బాధితులు ఎవరు..? అక్రమ రవాణా ముఠాలు యువతను ఏ విధంగా ఆకర్షిస్తాయి, అనుమానాస్పద పరిస్థితులను ఎలా గుర్తించాలి వంటి ముఖ్యమైన అంశాలను వివరించారు. అలాగే సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తదితర సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు, ఉద్యోగ అవకాశాలు, ఆకర్షణీయమైన ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్ అబ్యూస్ వల్ల కలిగే శారీరక, మానసిక, కుటుంబ, సామాజిక దుష్పరిణామాలను కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు మాట్లాడుతూ..విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సమాజంలో ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ప్రజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం, అప్రమత్తత పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నంద్యాల సరిత, కే. సంతోష్, ఓ. సోమలింగం, వై. నరసింహారావు, బి. స్నేహమాల, ఎస్. రజిని, వై. విజయకుమార్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎల్నినో ను ఎదుర్కునేందుకు అందరూ సిద్ధం కావాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎల్నినో ను ఎదుర్కునేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవి బాబు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచా యతీలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకు టుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎల్నినో ను తట్టుకునేందుకు నీటిని పొదు పుగా వాడుకోవాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎంపీ డీవో యం.యర్రయ్య మాట్లాడుతూ మొదటి విడతలోని ఇందిరమ్మ ఇళ్లను ఆక్టోబర్ నాటికి పూర్తి చేయాలని చెప్పారు. రెండో విడతలో 600 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారన్నారు. పూరి గుడిసెలు, టార్పాలిన్ ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఫించన్ ల దరఖాస్తులు నిబంధనల మేరకు ఆన్లైన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ జెఈ మాధవి మాట్లాడుతూ రానున్న కాలంలో ఎల్నినో వలన అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. నీటిని వృధా చేయకుండా, పొదుపు గా వాడుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ పి.రాంప్ర సాద్, పంచాయతీ అధికారి యం. శ్రీనివాసరావు, గ్రామా పంచాయతీ సర్పంచ్ లు సంఘం అధ్యక్షుడు రాయపూడి రామారావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కట్టెకోల నాగార్జున, శీలం వెంకటలక్ష్మి, బోయిన వేణు, కమదన ప్రవీణ్, దండా రంగయ్య, ధీరావత్ ఆశోకరాణి, అమరగాని యల్లయ్య, తేజావత్ శివాజీ, గుండపనేని లక్ష్మణావు. ఏలూరి రామారావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భజలాల వృద్ధికి నీటికుంటలే మార్గం.

**రైతులంతా తమ భూమిలో కుంటలు ఏర్పాటు చేసుకోవాలి**

**ప్రస్తుత పరిస్థితులు ప్రతికూలమైనవి..**

**అందరి సహకారంతో ముందుకెలుదాం.**

**.కూసుమంచి, ఆగస్టు 22 (ప్రభాతవార్త) :**

రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంక రహదారిలో నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు. నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు,



ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరగడానికి అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. అదేవిధంగా నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో



కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ డీ సైదులు, కూసుమంచి ఏడీఏ, కూసుమంచి సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, వ్యవసాయాధికారిణి వాణి, ఎ పిఓ, ఇసి, ఎఈవో, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత టీఏ లు రైతులు, నీటి కుంటల నిర్మాణానికి సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రతీ ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మీగడ గోపి పిలుపు నిచ్చారు. గువ్వలగూడెం గ్రామంకు చెందిన మీగడ గోపి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గా నియమితులైనారు. ఈ సందర్భంగా శనివారం గువ్వలగూడెం గ్రామంలో విలేకరులతో మీగడ గోపి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్న తీరుపై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. తన పై ఎంతో నమ్మకంతో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గా నియమించినందుకు మీగడ గోపి ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మినర్సయ్య, జిల్లా అధ్యక్షుడు నరుకుల వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల హామీ తక్షణమే నెరవేర్చాలి.

**.టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు..**

**కూసుమంచి, ఆగస్టు 22 (ప్రభాతవార్త) :**

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల హామీలో ప్రభుత్వం ఏర్పాడితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలం ఇచ్చి, ఇండ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సుబ్లేడు గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర మధ్యాహ్నా నికి కూసుమంచి చేరుకుంది. ఈ పాదయాత్రలో జిల్లా అధ్యక్షుడు ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డిలు తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. కూసుమంచి మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ఫూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. తహసీల్దార్ కార్యాలయంలో అదే సమయానికి అధికారులతో సమావేశం అయిన కలెక్టర్ దివాకర టీఎస్ కు వినతిపత్రం అందజేశారు. ఎన్నోఏండ్ల జర్నలిస్టుల కల ప్రజాప్రభు త్వంలో నెరవేర్చాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ..అవసరం అయితే ప్రభుత్వంతో మాట్లాడి బీపీఎల్ కోటాలోనైనా



జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ పెంద్ర అంజయ్య, సీనియర్ జర్నలిస్ట్ పందిరి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు కర్ణబాబు, రామబ్రహ్మం, సంతోష్, ఇరుగు శ్రీను, తిప్పర్తి సైదులు, వడ్డెబోయిన వెంకయ్య, జనార్ధన్, ఇతర జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పాదయాత్రకు పలువురి మద్దతు

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 22.**

మండలంలోని సుబ్లేడులో సోయబుల్లాఖాన్ విగ్రహంవద్ద శనివారం టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు వర్ధంతిని జరుపు కున్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ యూనియన్లకు అతీతంగా ఇళ్ల స్థలాలు , ఇండ్లు కూడా ఇవ్వాలని , జీవిత బీమా అమలయ్యేలా చూడాలని తాహశీల్దార్ కార్యాలయాలల్లోకి వెళ్లి వినతి పత్రాలు ఇస్తూ పాదయాత్ర చేస్తూ ముందుకు సాగుతున్నా మన్నారు. టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా నాయకులు ఖదీర్ ఎన్ డి కర్ణ నాగిరెడ్డి లక్ష్మారెడ్డి దగ్గుపాటి మాదవరావు , సత్యనారాయణ బాబు పోలపొంగు నాగరాజు రాజేష్ , మిత్రపక్షాల నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీధర్ రెడ్డి సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్



కొమ్ము శ్రీను మాస్ లైన్ జిల్లా నా య ం క ం ల ం నా గే శ్వ ర రా వు తిమ్మిడి హనుమం తరావు , గొర్రె పాటి రమేష్ , బీఎస్పీ నాయకులు వెన్నబోయిన రమేష్ యాదవ్ , నల్లగట్టు శంకర్ , ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం సుబ్లేడు గ్రామ నాయకులు సుమన్ రెడ్డి తదితరులు పాల్గొని జర్నలిస్టులకు గవర్నమెంట్ నుండి ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వకపోతే వారు చేసే పోరాటాలల్లో తాము కూడా భారీ ఎత్తున పాల్గొని వారి యొక్క డిమాండ్లు నెరవేర్చేంతవరకు వారి పక్షాన పోరాడుతామని ముక్తకంఠంతో తెలియజేశారు .

# దివ్యాంగుల కు అండగా నిలుస్తున్న ప్రభుత్వం

**నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తుందని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో మండలం లోని దివ్యాంగులు ఆరుగురికి స్కూటీలు అందించారు. దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య మాట్లాడుతూ ఒక్కో స్కూటీ రూ.1.30 లక్షల విలువైన వాహానాలను దివ్యాంగులకు అందించారని చెప్పారు. దివ్యాంగుల ఆత్మగౌరవం నిలబెట్టుకునేలా మంత్రి వాహానాలు అందించారని అన్నారు. దివ్యాంగుల పక్షపాతిగా మంత్రి శ్రీనివాసరెడ్డి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నారని, మంత్రికి రుణపడి ఉంటామని చెప్పారు. ప్రభుత్వం దివ్యాంగుల కు భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు, స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తహాశీల్దార్ పి.రాంప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్ లు కట్టెకోల నాగార్జున, రాయపూడి రామారావు, కమదన ప్రవీణ్, ఏలూరి రామారావు, దండా రంగయ్య. టి.డీ.జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**పారదర్శకంగా అంగన్వాడీ టీచర్లు, సహాయకుల ఎంపిక ప్రక్రియ**

**జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన**

**కొత్తగూడెం, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



జిల్లా జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టుల భర్తీకి చేపట్టిన ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎటువంటి దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, తమకు పరిచయాలు ఉన్నాయని చెప్పే వ్యక్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ గారు చైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశించిన అర్హతలు, రిజర్వేషన్ నిబంధనలు మరియు మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరికి ఉద్యోగం వస్తుందో ముందుగా ఎవరికీ తెలియదని, ఎంపిక పూర్తిగా నిబంధనల ప్రకారం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, దళారులను ఆశ్రయించకుండా అధికారిక ప్రక్రియపై మాత్రమే ఆధారపడాలని సూచించారు. వచ్చే వారంలో అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముఖాముఖి (ఇంటర్వ్యూ) నిర్వహించే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన వివరాలను అధికారికంగా తెలియజేస్తామని జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా తెలిపారు.

## దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు

**భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి**

**భద్రాచలం, ఆగస్టు 22(ప్రభాతవార్త):**



భద్రాచలం మండల పరిధిలోని 5 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ విద్యార్థులకు ఈ నెల 25వ తేదీన ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు జిగ్‌జాగ్ రన్నింగ్, మ్యూజికల్ చైర్, కప్పు గంతులు, బాతు నడక, లెమన్ అండ్ స్పూన్ రేస్, 50 మీటర్ల పరుగు పందెం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 15 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు 100 మీటర్ల పరుగు పందెం, నిదాన నడక పందెం, కుర్చీల ఆట, షాట్‌పుట్ త్రో, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హైజంప్, క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తామని వివరించారు. పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక భవిత కేంద్రానికి చెందిన ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ (ఐఈఆర్పీ) ఎస్. పద్మావతి, ఆర్. సుమలత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రత్యేక అవసరాలున్న (దివ్యాంగ) విద్యార్థులందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**పాల్వంచ, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ జన్మదినం సందర్భంగా సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల కనకేష్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో పెద్దమ్మగుడి మాజీ అధ్యక్షులు మహిపతి రామలింగం, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్నగౌడ్, ఏ.డి.ఈ. వై. వెంకటేశ్వరరావు, బూసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పెంట కుప్పల మధ్య విద్యార్థుల చదువులు

**తరగతి గదులలోకి వస్తున్న దుర్వాసన**

**విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం విద్యార్థులపై కనికరం లేని అధికారులు,పాలకులు**

**దమ్మపేట రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త :**

నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో వసతులు కరువయ్యాయి. పట్టించుకునే వారు లేకపోవడంతో దుర్గంధంలోనే చదువులు. ఖివార్తఖిసందర్శనలో వసతులు లేక విద్యార్థుల అవస్థలు



సీసీ రోడ్డుకి ఆనుకొని పాఠశాల

బయటపడ్డాయి. మండల కేంద్రంలోని మల్లారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద దుర్గంధంతో నిండిన పరిసరాలు. ఇలా నిత్యం అయితే సమస్యలపై విద్యార్థులు కుస్తీ పట్టవలసి వస్తుంది. వారు నిత్యం అనుభవిస్తున్న నరకం



ఎలాంటిదంటే అక్కడికి వెళితే ఇట్టే అర్థం చేసుకోవచ్చు. 34 మంది పిల్లలు, ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ పాఠశాలకు పిల్లలు ఆడుకోవడానికి కనీసం ఆటస్థలం లేదు. పాఠశాలకు ఇరువైపులా పశువుల, మేకల కొట్టాలే దర్శనమిస్తాయి. పాఠశాలకు రెండు వైపులా పెంట కుప్పలు. పాఠశాలకు మనం వెళ్ళాలి అంటే అక్కడ వెదజల్లే దుర్గంధానికి వాంతులు అవడం ఖాయం. అటువంటి పరిసరాల్లో విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. ఈ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై సంబంధిత అధికారులకు కానీ, పాలకులకు కానీ కనికరమే లేదు. పశు, మేకల కొట్టాలతో తరగతి గదులలోకి తీవ్రమైన దుర్వాసన వస్తుంది. మధ్యాహ్నం భోజన సమయంలో పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా తుఫాను వల్ల పడే జల్లులకు విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుంది. దుర్వాసన వల్ల వాంతులు, విరోచనాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు సోకడం ఖాయం. పాఠశాల పరిసర ప్రాంతాలలో పెంటకుప్పల వలన ఈగలు, దోమలు పెరగడంతో పాటు దుర్వాసన భరించలేక పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాల సమీపంలోనే ఈ దుస్థితి ఉండడంతో విద్యార్థుల ఆరోగ్యంపై స్థానిక ప్రజలు తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఇదే పాఠశాలపై ఖివార్తఖి పత్రికలో వచ్చిన కథనానికి ఎమ్మెల్యే,ఎండిఓ, ఎంఈఓ, సందర్శించి ప్రహరీ గోడ నిర్మిస్తామని స్థానికులకు చెప్పి వెళ్ళారే తప్ప ఎటువంటి చర్యలను చేపట్టలేదు. ఇప్పటికైనా విద్యార్థుల అవస్థలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**పరిష్కార మార్గం...:** ఇక్కడ స్థానిక ప్రజలు తెలిపిన ప్రకారం పాఠశాల ఎదురుగా నివసిస్తున్న వారికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు చేయడం, లేదా పాఠశాలను మరో ప్రాంతానికి తరలించడం తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదని స్థానికులు తెలిపారు.



**ఎంఈఓ జగవతి వివరణ...** మల్లారం పాఠశాల సమస్యలు, దుర్వా సనతో విద్యార్థులు పడుతున్న సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. వారు కూడా స్పందించి శాశ్వత పరిష్కారం చేద్దా మని తెలియజేశారు.

# జనసేన 'గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ'లో గడల... !?

**ఖమ్మం-వరంగల్-నల్గొండపై పవన్ వ్యూహమా?**

**అధిష్ఠానం ఓకే అంటే ఎమ్మెల్సీ బరిలోకి డాక్టర్ గడల శ్రీనివాసరావు**

**విద్యావంతుడు.. మాజీ ఉన్నతాధికారి..**

**సేవా కార్యక్రమాలతో పరిచయం**

**జనసేనకు కలిసొచ్చే సమీకరణాలపై చర్చ**

**కొత్తగూడెం, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

తెలంగాణలో రాజకీయంగా తన ఉనికిని విస్తరించేందుకు జనసేన కసరత్తు చేస్తుండగా.. ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఆ పార్టీకి కీలక రాజకీయ ప్రయోగ వేదికగా మారనుందా? అనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే మాజీ ప్రజారోగ్య సంచాలకుడు, జనసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరు అనూహ్యంగా తెరపైకి రావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

**పదవి కోసం కాదు.. రాజకీయ విస్తరణకు వేదిక?**

జనసేనకు తెలంగాణలో బలమైన ప్రజా ప్రాతినిధ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యావంతులు, యువత, పట్టభద్రుల్లో పార్టీకి అనుకూల వాతావరణాన్ని నిర్మించుకోవాలంటే.. ఆ వర్గాలతో నేరుగా అనుసంధానం కలిగిన అభ్యర్థి అవసరమనే అభిప్రాయం పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమీకరణలో డాక్టర్ గడల శ్రీనివాసరావు సరైన ఎంపిక కావచ్చన్న చర్చ ఇప్పుడు ఊపందుకుంది. వైద్యుడిగా, ఉన్నతాధికారిగా పనిచేసిన అనుభవంతో పాటు ప్రజారోగ్య రంగంపై అవగాహన, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో పరిచయం, విద్యావంతుడిగా ఉన్న గుర్తింపు.. ఇవన్నీ పట్టభద్రుల ఎన్నికల్లో ఆయనకు అనుకూల అంశాలుగా పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం.

**కొత్తగూడెం నుంచి 'రాష్ట్రస్థాయి' ప్రయోగం**

గడల శ్రీనివాసరావు పేరు ఎమ్మెల్సీ బరిలో వినిపించడం వెనుక మరో ఆసక్తికర కోణం కూడా కనిపిస్తోంది. కొత్తగూడెం రాజకీయ పరిధిని దాటి.. రాష్ట్రస్థాయిలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు ఇది ఆయనకు తొలి పెద్ద అవకాశం కావచ్చన్న చర్చ సాగుతోంది. జనసేనకు కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయంగా స్థానం బలోపేతం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.



**పట్టభద్రుల ఓటు.. జనసేనకు కొత్త పరీక్ష!**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ రాజకీయ ఎన్నికలకు భిన్నంగా ఉంటాయి. అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్, విద్యావంతులతో అనుబంధం, సమస్యలపై అవగాహన, ప్రచార సామర్థ్యం వంటి అంశాలు కీలకంగా మారతాయి. అందుకే పార్టీ గుర్తింపు కంటే అభ్యర్థి వ్యక్తిగత ప్రభావం కూడా ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉన్న ఎన్నికల్లో గడల వంటి విద్యావంతుడైన మాజీ ఉన్నతాధికారిని ప్రయోగించడం జనసేనకు వ్యూహాత్మక నిర్ణయం కావచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అధిష్ఠానం ఆదేశిస్తే వెనక్కి తగ్గేది లేదు! పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసేందుకు గడల శ్రీనివాసరావు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వర్గాల్లో చర్చ జరుగుతోంది. అవకాశం వస్తే "పూర్తి శక్తితో పోరాడి విజయం సాధిస్తాం" అనే ధీమాతో ఆయన ఉన్నట్లు సమాచారం. అయితే అభ్యర్థిత్వంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. జనసేన అధిష్ఠానం నిర్ణయం తీసుకున్న తర్వాతే గడల రాజకీయ అడుగులు ఏ దిశగా సాగనున్నాయనే దానిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**గడల బరిలోకి వస్తే.. మారనున్న సమీకరణాలు..?**

ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని భావించిన నేపథ్యంలో.. జనసేన నుంచి గడల వంటి అభ్యర్థి రంగంలోకి వస్తే పోటీకి కొత్త రంగు వచ్చే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. ముఖ్యంగా యువత, పట్టభద్రులు, విద్యావంతుల ఓటింగ్‌ను ఆకర్షించడంలో ఆయన ఎంతవరకు ప్రభావం చూపుతారనేది ఆసక్తికరంగా మారనుంది. ఇది కేవలం గడల శ్రీనివాసరావు ఎమ్మెల్సీ పోటీ అంశమేనా?, లేక తెలంగాణలో జనసేన రాజకీయ విస్తరణకు తొలి పెద్ద అడుగా? అనేది అధిష్ఠానం నిర్ణయం వెలువడితే ఈ ప్రశ్నలకు సమాధానం దొరికే అవకాశం ఉంది.

## అడవిమల్లెల స్థానిక గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్ల భర్తీ కి పిలుపు

**కళాశాల ఇంచార్జి నాగ శిరోమణి**

పెనుబల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త



టిజి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల అడవిమల్లెల లోని అన్ని తరగతుల యందు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కి 24/08/2026 సోమవారం ఉదయం 10.30 గంటలకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తామని కళాశాల ఇంచార్జి నాగ శిరోమణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సీట్లు మెరిట్ ఆధారంగా, మిగతా అన్ని తరగతులకు సీట్లు లాటరీ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులు వారి దరఖాస్తునకు మార్క్స్ మెమో, టీసీ, క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కాపీ, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ ఫోటోలు 05 తీసుకొని స్పాట్ అడ్మిషన్ కి రావలసిందని తెలిపారు. 5వ తరగతి లో 15, 7 వ టిజి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల అడవిమల్లెల లోని అన్ని తరగతుల యందు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తామని కళాశాల ఇంచార్జి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సీట్లు మెరిట్ ఆధారంగా, మిగతా అన్ని తరగతులకు సీట్లు లాటరీ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులు వారి దరఖాస్తునకు మార్క్స్ మెమో, టీసీ క్యాస్ట్ ఇన్కమ్, ఆధార్ కాపీ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ ఫోటోలు 5 తీసుకొని స్పాట్ అడ్మిషన్ కి రావలసిందని విజ్ఞప్తి చేశారు. 5వ తరగతి లో 15, 7 వ తరగతి లో 4, 9వ తరగతి లో 01, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి నందు 14, బైపీసీ నందు 03 సీట్స్ ఖాళీ గా ఉన్నవి. తరగతి లో 4, 9వ తరగతి లో 01, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి నందు 14, బైపీసీ నందు 03 సీట్స్ ఖాళీ గా ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోగలరని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగ శిరోమణి తెలిపారు.

## వర్షం పడితే చిత్తడి.. చిత్తడే

**బురద కూపాలుగా వెంకటాపురం వీధులు..**

**జారిపడుతున్న జనం.. పట్టించుకోని అధికారులు..**

కల్లూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త



వర్షం పడిందంటే చాలు. వెంకటాపురం గ్రామ ప్రజలకు నరకయాతనే. రోడ్లన్నీ బురద కూపాలుగా మారి, అడుగుపెట్టేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా.. వాహనాలపై వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా ఇదే సమస్య వెంటాడుతున్నా శాశ్వత పరిష్కారం చూపే నాథుడే లేకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై జారిపడుతున్న వాహనదారులు బురదమయమైన రోడ్లపై ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి స్కిడ్ అవుతున్నాయి. ఇప్పటికే పలువురు కిందపడి గాయాలపాలయ్యారు. కల్లూరు మండలంలోని వెంకటాపురం, తాళ్లూరు గ్రామాల్లోనూ ఇదే దుస్థితి నెలకొంది. కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలైన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్లపై నడవాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి...అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ గ్రామంలోకి రావడానికి సైతం రోడ్లు సహకరించని దుస్థితి నెలకొంది. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆస్పత్రికితరలించేందుకు కుటుంబ సభ్యులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షం పడిన ప్రతిసారీ ఇదే సమస్య పునరావృతమవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమా...? ఏడాది పొడవునా సమస్య ఉన్నా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతున్నా శాశ్వత పరిష్కారం ఎందుకు చూపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇకనైనా కార్యాలయాలకే పరిమితం కాకుండా వార్డుల్లో పర్యటించి ప్రజల కష్టాలను కళ్లారా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలి..వెంకటాపురం, తాళ్లూరు గ్రామాల్లో అధ్వానంగా ఉన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రజలు మరింత తీవ్రంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## విబిజి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ**

పెనుబల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త



విబిజి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం శనివారం చలమల సూర్యనారాయణ భవన్ పెనుబల్లిలో గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మెరుగు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన12 సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులకు గాని, పేదలకు గాని, చేసిందేమీ లేదని ఆయన అన్నారు. ప్రజల నడ్డి విరిసి వసూలు చేస్తున్న జీఎస్టీ పనులను కూడా కార్పొరేట్ వాళ్లకు రాయితీలు ఇస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మికుల మీద భారాలు వేస్తున్నారన్నారు. వామ పక్షాలు ,వ్యవసాయ కార్మిక సంఘాలు, పోరాడి సాధించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ బిల్లు తెచ్చి కేంద్రం 60 శాతం భరిస్తుంది రాష్ట్రాలు 40!! భరించాలని షరతు పెట్టి అమలుకు పూనుకోవడం అంటే ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు లేకుండా చేయడమేనన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు బడ్జెట్ లేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం ప్రతినెల 2 లక్షల కోట్లు జీఎస్టీ పన్నులు వసూలు చేస్తూ సంపన్నులకు కార్పొరేట్లకు రాయితీలుస్తూ, వ్యవసాయ కార్మికులకు, పేదలకు, ఉపాధి పని లేకుండా చేస్తుందన్నారు. పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని వి బి జి రాంజీ బిల్లు రద్దు చేయాలని 125 రోజులకు పని దినాలు పెంచామని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 86 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తున్నారని, న్యాయం జరగాలంటే మూడు లక్షల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వమే రేషన్ షాపుల ద్వారా ప్రతి కుటుంబానికి 30 కేజీల బియ్యం ,14 రకాల నిత్యవసర వస్తువులు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, కోసం ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ప్రతి నెలా 10 వేలరూపాయలు ఇవ్వాలన్నారు. పేదలకు ప్రతినెల సంక్షేమం కోసం ఇచ్చే పదివేల రూపాయలు భారతదేశం లోనే పారిశ్రామిక రంగం సేవారంగం ఉత్పత్తి రంగం అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం వల్ల భారత దేశంలోని సాధారణ ప్రజలకి ఏ మేలు జరగదని పేదలకి సంక్షేమ పథకాలను వర్తింపజేయడం వల్ల భారతదేశ జిడిపి పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి అన్నారు. మున్సిపాలిటీలలో కూడా ఉపాధి హామీ పనిని వంద రోజులు నుంచి 150 రోజులకు పెంచి 400 రూపాయలు రోజుకూలి ఇస్తానన్న మాటను నిలబెట్టుకోవాలి అన్నారు. ప్రతి మహిళకు ప్రతినెలా 2500 రూపాయలు ఇస్తానన్న హామీని అమలు చేయాలి అన్నారు. సామాజిక పెన్షన్లన్నీ4000 కి పెంచాలి అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇస్తానన్న 12 వేల రూపాయలను వ్యవసాయ కార్మికులందరికీ ఇవ్వాలి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు అరులైన పేదలందరికీ స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కోసం గోదావరి మీద ఆనకట్ట కట్టి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గత కార్యక్రమాలు భవిష్యత్ కర్తవ్యాలు ఎజెండాను డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా చర్చించి సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 31 వ తారీకు ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాజిరి శ్రీను కోరారు .గిరిజన గిరిజనేతల పేదలకు పోడు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు పులి కృష్ణయ్య , చల్లా నాగేశ్వరరావు, కువ్వారపు లక్ష్మణరావు, బండి వేలాద్రి, దాట్ల రాంబాబు వడ్డెగ బజారు, అనుమోలు కృష్ణయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి చలమల విఠల్ పాల్గొన్నారు.

## బియ్యం డెలివరీలో డిఫాల్ట్ అయిన మిల్లులపై కేసులు నమోదు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:




మహబూబాబాద్ జిల్లాలో డిఎంఆర్ బియ్యం డెలివరీలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లపై ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్(సివిల్ సప్లైస్)ఎక్స్ అఫిషియో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ, ఎస్పీ శబరీష్‌లతో కలసి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మొత్తం ఐదు రైస్ మిల్లులపై కేసులు నమోదు కాగా, తెలంగాణ ప్రభుత్వం - పౌర సరఫరాల శాఖ ప్రత్యేకంగా చేపట్టిన మిషన్ కె-100 కార్యక్రమంలో భాగంగా మరో మూడు డిఫాల్ట్ రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి, డిఫాల్ట్ అయిన మొత్తాన్ని మిల్లర్ల వద్ద నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. మిషన్ కే-100 కార్యక్రమంలో భాగంగా శ్రీ తిరుమల బిన్నీ రైస్ మిల్లు కేసముద్రం, శ్రీ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ కేసముద్రం తదితర డిఫాల్ట్ రైస్ మిల్లులపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను రికవరీ చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని ధనలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ఖరీఫ్ 2023-24 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీలో డిఫాల్ట్ అయినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచినట్లు గుర్తించబడిందని సంబంధిత రైస్ మిల్లర్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు బకాయిలను చెల్లించకపోవడంతో ధనలక్ష్మి ఇండస్ట్రీస్‌పై సంబంధిత చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ధాన్యం, డిఎంఆర్ బియ్యం డెలివరీ ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో ఎటువంటి డిఫాల్ట్‌లు లేదా అవకతవకలను ఉపేక్షి ంచబోమని అధికారులు స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించని రైస్ మిల్లర్లపై చట్టపరమైన చర్యలతో పాటు, ప్రభుత్వ బకాయిల రికవరీ కోసం కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## డంపింగ్‌యార్డు షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు22,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 26వ వార్డులో డంపింగ్‌యార్డు షెడ్డు నిర్మాణ పనులను శనివారం వార్డు కౌన్సిలర్ మాలోతు శ్రీదేవిబాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సహకారంతో సుమారు రూ.15,77,955 నిధులతో పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఉన్న చెత్తను సేకరించి అప్పటికప్పుడు చెత్తను వేరుచేయడానికి అడ్వాన్స్‌డ్ మిషనరీ ఏర్పాటు చేయడం కోసం షెడ్డు నిర్మాణం చెపట్టినట్లు తెలిపారు. చుట్టుప్రక్కల కాలనీవారికి ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే స్పందించి పనులను మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అజ్మర సురేష్, బాలునాయక్, శ్రీకాంత్, శ్యాంప్రసాద్, శైలజ, రవియాదవ్, రవినాయక్, అనిల్, జాన్సన్, రాజు పాల్గొన్నారు.